నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
బుధవారం 15 ఫిబ్రవరి 2023



'ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోడల్ అధికారులను నియమించండి '

మహబూబ్ నగర్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా జిల్లా స్థాయిలో నోడల్ అధికారుల నియామకం పూర్తి చేయాలని జి హెచ్ ఎంసి కమిషనర్, ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డి. ఎస్. లోకేష్ కుమార్ అన్నారు. మంగళవారం ఆయన హైదరాబాద్ నుండి మహబూబ్ నగర్– రంగారెడ్డి– హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్న జిల్లాల కలెక్టర్లతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు.తుది పోలింగ్ కేంద్రాల ఖరారు, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు , బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల సామాగ్రి, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు సంబంధించిన ఏర్పాట్ల పై చర్చించారు. బ్యాలెట్ పేపర్ ,కోవిడ్ నిబంధనలను పాటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ,జిల్లా ఎన్నికల అధికారి జి. రవి నాయక్ ,ఆర్డీఓ అనిల్ కుమార్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ అఖిల ప్రసన్న, డిటి జాఫర్ ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

అద్దెకు ఆర్టీసీ బస్సులు

నవ తెలంగాణ – మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ఆర్టీసీ డిపోలో గల లగ్జరీ బస్సులు అద్దెకు ఇస్తామని డిపో మేనేజర్ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. అనుభవం గల డ్రైవర్లతో నడిపిస్తున్నామని వారు అన్నారు. ఈ వేసవి కాలంలో వివాహ వేడుకలకు ఇతర శుభాకాంక్షలు మా ఆర్టీసీ బస్సులు అద్దెకు తీసుకుంటే 10శాతం రాయితీ ఇస్తామన్నారు. ప్రైవేటు వాహనాలు అంతా సురక్షితం కాదని, అందుకు ఆర్టీసీ బస్సులను ఉపయోగించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అధికారులు ఉన్నట్లా..లేనట్లా ?

- ప్రయోజనం లేని ప్రజావాణి
- నెలల తరబడి తిరిగినా పరిష్కారం కాని సమస్యలు
- తప్పని స్థితిలో కోర్టు గుమ్మం తొక్కుతున్న బాధితులు
- సిబ్బంది లేరన్న కారణంతో కాలయాపన
- కొత్త జిల్లాలలోనూ... పేరుకుపోతున్న సమస్యలు





నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

కార్యాలయం ఏదైనా అధికారి ఎవరైనా... వ్యవహరిస్తున్న తీరు ఒక్కటే. జిల్లా వ్యాప్తంగా ఎన్ని మీ సేవలు ఉన్నా... వాటిద్వారా పంపిణీ ప్రతిపాదనలు సైతం అమలుకు నోచుకోవడం లేదు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణికి వచ్చే పిర్యాదులు సైతం పరిష్కారం కావడం లేదు. జిల్లాల్లో వెయ్యికి పైగా భూమి, మైనింగ్, అవినీతి తధితర పిర్యాధులు వస్తుంటాయి. ఐదు నెలలు దాటినా పిర్యాదులను పరిష్కారం చూపరు. నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కలెక్టర్ కార్యాలయంలోని సోమవారం ఒకరోజే... 150 పిర్యాదులోచ్చాయి. ఇవన్ని కేవలం ధరణిలో ఉన్న వివాదాస్పద విధానాల వల్ల వచ్చినవే. తాడూరు మండలం రాములుగౌడ్, కల్వకుర్తి మండలం వెంకటమ్మ, రామచంద్రమ్మకు చెందిన భూములు వారి తండ్రి పేర ఉంది. ధరణి వచ్చిన తర్వాత సాంకేతిక కారణాల పేరుతో వారసులకు బదిలీ కాలేదు. ఇప్పుడు పట్టా కోసం వెలితే ధరణి సైట్‌లో మీ సమస్య పరిష్కారంకు దారి లేదని చెబుతున్నారు. అధికారుల వైఫల్యం వల్ల కొన్ని సర్వే నెంబర్లు మిస్ అయితే వాటిని పొందుపరచడానికి సైతం వీలు లేదు. ప్రభుత్వ, పోరంపోగు, గైరాన్ భూములయితే భూములు ఇతరుల చేతుల్లోకి వెల్లరాదని పట్టాలు చేయకపోవచ్చు. సొంత భూములు, వారసత్వంగా రావల్సిన భూములను ఎందుకు పట్టా చేయడం లేదో పాలకులు చెప్పాల్సి ఉంది. కనీసం పేరులో తప్పు ఉన్నా... అధికారులకు మార్చే హక్కు లేదు.ఇటువంటి సమస్యలపై నిత్యం రైతులు ప్రజలు అధికారల చుట్టూ తిరుగుతూ... లక్షలు ఖర్చు చేసినా.. ఫలితం లేకుండాపోతుందని బాధితులు వాపోతున్నారు. కొంతమంది రైతులు, బాధి తులైతే అధికారుల చుట్టు తిరిగి చేసేది లేక కోర్టు వరకు వెళ తున్నారు.

జిల్లాలో 50కి పైగా ప్రభుత్వ శాఖలున్నాయి. వీటిలో అనేక సమస్యలు పేరుకపోయిఉన్నాయి. ఆర్థికేతర సమస్యలు సైతం పరిష్కారం కావడం లేదు. మీ సేవ వచ్చిన తర్వాత కార్యాలయాల్లో పని తగ్గినా... బాదితుల సమస్యలు పరిష్కారం కావడం లేదనే విమర్శలు వస్తున్నాయి.

ప్రజా సమస్యలు పరిష్కారం కాకుండా పోరుకుపోతున్నాయి. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి జిల్లాలు, మండలాలు, కార్యాలయాలు, గ్రామపంచాయితీలు ఎన్ని ఏర్పడినా.. సామాన్యుల సమస్యలు పరిష్కారం కావడం లేదు. నెలల తరబడి తిరిగినా అధికారులు స్పందించకపోవడంతో తప్పనిస్థితిలో కోర్టు గుమ్మం ఎక్కుతున్నారు.ధరణి తీసుకొచ్చి సమస్యలకు చూపకుండా దాటవేసే దోరణి వల్ల అనేక మంది రైతులు పౌరులు ఇబ్బందుల పాడుతున్నారు.

అధికారులు సమస్యలను పెండింగ్‌లో ఉంచరాదు

జిల్లాలో అనేక సమస్యలు పేరుకపోయి ఉన్నాయి. వీటి పరిష్కారం కోసం అధికారులు కృషి చేయాల్సి ఉంది. ముఖ్యంగ ధరణి వచ్చిన తర్వాత రైతులు సమస్యల్లో చిక్కుకున్నారు. వెంటనే ధరణిలో స్వల్ప మార్పులు చేయడం ద్వారా అనేక సమస్యలు పరిష్కారమౌతాయి. ముఖ్యంగా ప్రజావాణికి వచ్చే సమస్యలు పరిష్కారం చేస్తే... సగం సమస్యలు తీరుతాయి.

ఆర్. శ్రీనివాసులు, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, నాగర్‌కర్నూల్

చిన్నారెడ్డి సేవలు విలువైనవి : మంత్రి



మహబూబ్ నగర్ : సామాజిక కార్యక్రమాల ద్వారా ఎందరికో సేవ చేసిన దివంగత చిన్నారెడ్డి ఎంతో స్ఫూర్తివంతంగా నిలిచారని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. మంగళవారం రెడ్డి సేవా సమితి ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు వేపూరి చిన్నారెడ్డి దశదినకర్మ సందర్భంగా మహబూబ్ నగర్ బండమీదిపల్లిలోని రాజా బహదూర్ రెడ్డి కన్వెన్షన్ సెంటర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మంత్రి హాజరయ్యారు. దివంగత చిన్నారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రెడ్డి హాస్టల్ ద్వారా కేవలం రెడ్డి సామాజిక వర్గానికి మాత్రమే కాకుండా ఎందరో పేద విద్యార్థులు విద్యనభ్యసించేందుకు చిన్నారెడ్డి చేసిన కృషి ఎంతో గొప్పదని మంత్రి పేర్కొన్నారు. కులమతాలకు అతీతంగా పేదలందరికీ సేవ చేయడం గొప్ప విషయమని ఆయన తెలిపారు. చిన్నారెడ్డి భౌతికంగా మన ముందు లేకున్నా ఆయన సేవలు మాత్రం చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. చిన్నారెడ్డి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఆయనను స్మరించుకుంటామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. రెడ్డి హాస్టల్ దారిలో అసంపూర్తిగా ఉన్న రోడ్డును పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ మన్నె శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, చిన్నారెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

15 నుంచి కానిస్టేబుల్, ఎస్సై అర్హత పరీక్షలు



మహబూబ్ నగర్ : నేటి నుండి ఈనెల 21వ తేదీ వరకు జరగబోయే ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కానిస్టేబుల్ మరియు ఎస్ఐల,పీఈటి,పీఎంటి అర్హత పరీక్షల నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ కే నరసింహ తెలిపారు. మంగళవారం జిల్లా స్టేడియం గ్రౌండ్ నందు అన్ని ఏర్పాట్లను యోగేష్ గౌతమ్ ఐపీఎస్‌తో కలసి పర్యవేక్షించారు. మొదటి ట్రయల్ నిర్వహిస్తామన్నారు. రెండవ ట్రయల్ రన్ ఉంటుందని తెలిపారు.ఈ సెలక్షన్ ప్రాసెస్ మొత్తం సీసీటీవీ పర్యవేక్షణ, కంప్యూటర్ టెక్నాలజీలతో పారదర్శకంగా నిర్వహించ బడుతుం దన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డీఎస్పీలు, మహేష్ ,శ్రీనివాసులు, ఏఓ రుక్మిణి, రిజర్వు ఇన్‌స్పెక్టర్ సురేష్, శ్రీనివాస్ కుమార్, అప్పల నాయుడు టెక్నికల్ టీమ్ ఎస్సై రాఘవేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి : డీకే అరుణ

నవతెలంగాణ– హన్వాడ



తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ప్రతి ఇంటికి తెలిసే విధంగా కార్యకర్తలు పనిచేయాలని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గుండాల గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు డాక్టర్ వెంకటయ్య ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజాగోస బీజేపీ భరోసా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆమె హాజరై మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక కార్యక్రమాలను చేపడుతుందని మండిపడ్డారు. రానున్న రోజుల్లో ప్రతి ఇంటికి ప్రభుత్వం చేపడుతున్న అక్రమాలపై కార్యకర్తలు వివరించాలన్నారు. ఇతర పార్టీల నుండి 20 మంది బీజేపీలో చేరారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు ఎన్‌పి వెంకటేష్ ,మండల నాయకులు,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఘన సన్మానం

నవ తెలంగాణ మహబూబ్ నగర్



డ్రాగన్ షోటోకాన్ కరాటే డూ ఇండియా విద్యార్థులు అంతర్జాతీయ కరాటే చాంపియన్‌షిప్‌లో పతకాలు సాధించడం అభినందనీయమని ఫౌండర్ సాలం బిన్ ఉమర్ అన్నారు. విశాఖపట్నంలో ఈనెల 9 నుంచి 12వ తేదీ వరకు జరిగిన ఇంటర్నేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్షిప్ లో పతకాలు సాధించి జిల్లా కేంద్రానికి చేరుకున్న డ్రాగన్ షోటోకాన్ మహబూబ్ నగర్ విద్యారులను మంగళవారం రైల్వే స్టేషన్ ఆవరణలో ఘనంగా సన్మానం చేశారు. పతకాలు సాధించిన ఆర్.సాయి నాథ్‌రెడ్డి (బంగారు పతకం), కె.మహీధర్ (రజత పతకం), మనో వికాస్, సింధూర (కాంస్య పతకాలు)లను శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సాలం బిన్ ఉమర్, మాజీ ఎంపీటీసీ వెంకట్రాములు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జాన్ సుందర్, అభిలాష్ హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్గనైజేషన్ ఫౌండర్ సరోజనమ్మ, పీటర్, డ్రాగన్ షోటోకాన్ మహబూబ్ నగర్ అర్బన్ అధ్యక్షులు, మాస్టర్ ఎస్ కే.మోసీన్, కె.రమేశ్ పాల్గొన్నారు.

అమ్మానాన్నలు దేవుళ్ళతో సమానం : హెచ్‌ఎం

గండీడ్ : అమ్మానాన్నలు దేవుళ్ళతో సమానమని హెచ్‌ఎం.కె. యం.చంద్రకాంత్ అన్నారు. మండల పరిధిలోని రుసుంపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం అమ్మానాన్న పాదపూజ కార్యక్రమాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో రామలింగం స్వామిజీ గారి సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విలువలు పతన మవుతున్న నేటి ఆధునిక సమాజంలో విలువల సంరక్షణ ధ్యేయంగా నేడు పాఠశాలలో విద్యార్థుల చేత వారి వారి అమ్మానాన్నలకు పాదపూజ కార్యక్రమం నిర్వహించడం ద్వారా విద్యార్థులకు తల్లిదండ్రుల పట్ల ప్రేమ, అనుబంధం,గౌరవం, భక్తి భావం నెలకొల్పవచ్చునని తెలిపారు. సమాజం బాగుపడాలంటే ప్రతి ఒక్కరూ మంచి ప్రవర్తనను అలవర్చుకోవాలని కోరారు.రుసుంపల్లి పాఠశాల విద్యార్థులు రేపటి భావి సమాజ నిర్మాణంలో కీలకపాత్ర వహించాలన్నారు. కార్యక్రమంలో రామలింగం స్వామీజీ, పవన్ స్వామీజీ, రమేష్ స్వామీజీ, కె.శిరీష గ్రామ సర్పంచ్,బి.వెంకటయ్య ,చైర్మన్‌ఆశన్న ,పాఠశాల ఉపాద్యాయులు శ్రీకాంత్, అసద్, గోపాల్, లాలయ్య, నర్సింహారెడ్డి,ఎ.కుర్మయ్య, బి.కుర్మయ్య అరుణ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

'ఎమ్మెల్సీగా కాటేపల్లి జనార్దన్ రెడ్డిని గెలిపించాలి '



మహమ్మదాబాద్ : ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా కాటేపల్లి జనార్దన్ రెడ్డిని గెలిపించాలని పీఆర్టియూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక ఉపాధ్యాయునిగా జీవితం ప్రారంభించి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పని చేసి, ఉపాధ్యాయులకు అందుబాటులో ఉండి మరొకవైపు సంఘ నాయకునిగా ఉపాధ్యాయులకు విశేష సేవలను అందించి, తద్వారా తన ఏడు సంవత్సరాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయ పదవీ కాలాన్ని వదిలి అందరీ అభిమానంతోటి 2011 నుంచి నేటి వరకు రెండు పర్యాయాలు ఎమ్మెల్సీగా పనిచేసి అన్ని వర్గాల ఉపాధ్యాయుల ఆదరాభిమానాలు చూరగొన్న ఏకైక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్దన్ రెడ్డి అని,రాష్ట్రంలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలు జూనియర్ కళాశాలలో డిగ్రీ కళాశాలలు ప్రభుత్వ పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సమస్యలు మోడల్ స్కూల్ సమస్యలు ఉపాధ్యాయుల సమస్యలు అన్నింటిని పరిష్కరించే ఏకైక ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ జనార్దన్ రెడ్డి. కొందరు ఉపాధ్యాయులు అందరూ వారిపైన నిన్నటి వరకు వారి సేవలను పొంది సొంత పైనాలు తీయించుకుని ఈరోజు జనార్దన్ రెడ్డి ఏమి చేయలేరని ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. మార్చి 13న జరిగే ఎన్నికలలో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమం రాష్ట్ర కోశాధికారి చంద్రశేఖర రావు, జిల్లా అధ్యక్షులు దూకుడు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బాల్రాజ్, సహాధ్యక్షులు విజయ్ భూషణ్, రామచందర్ రాథోడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కేశవులు, గండేడ్ మండల అధ్యక్షులు కురుమయ్య మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

గండీడ్ : మండల పరిధిలోని జిన్నారం గ్రామానికి చెందిన దాసరి ఎల్లమ్మ,జక్లపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి బాలయ్య,ఎల్లప్ప ఇటీవల మరణించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మహేశ్ రెడ్డి మంగళవారం వారి చిత్రపటానికి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబాలను పరామ ర్శించి,రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. పెద్దవార్వాల్ గ్రామానికి చెందిన ఈడిగి శాంతయ్యగౌడ్ అనారోగ్యంతో ఇటీవల మరణించారు.వారి కుటుంబసభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు శ్రీనివాసరెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరయ్య గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సర్పంచులు కాజయ్య, కాంతమ్మ,సీనియర్‌నాయకులు రాజ్‌కుమార్ రెడ్డి, పాల్గొన్నారు.

' కాలుష్య పరిశ్రమను తొలగించాలి '



బాలానగర్ : మండల పరిధిలోని గుండేడు గ్రామంలో గల కాలుష్య పరిశ్రమ తొలగించాలంటూ గత మూడు రోజుల నుండి రైతులు గ్రామస్తులు గేటు ముందు ధర్నా నిర్వహిస్తున్నారు. బాలానగర్ మండల జడ్పీటీసీ జర్పులకళ్యాణి మంగళ వారం ధర్నా చేస్తున్న వారికి తమ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామం పక్కన కాలుష్యం పరిశ్రమను తొలగించాలన్నారు. గుండెడ్ గ్రామ సమీపంలో గల మహావీర్ పేరోసిస్ ఐరన్ కంపెనీ కాలుష్యం నివారణ చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్,బి.ఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి, మొత్తిఘనపూర్ సర్పంచ్ మాలతీ యాదిరెడ్డి, యువకులు పాల్గొన్నారు.

వీరజవాన్ల త్యాగాలు మరువలేనివి :ఎస్సై

మిడ్జిల్ : వీర జవాన్ల త్యాగాలు ఎప్పటికీ మరువలేనివని వారి జ్ఞాపకాలు ఇప్పటికీ కూడా కళ్లెదటే కనిపిస్తాయని ఎస్సై రామ్ లాల్ నాయక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో పుల్వామా దాడిలో మరణించిన వీర జవాన్ల చిత్రపటానికి విద్యార్థులు కలిసి పూలమాలేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్,మండల అధ్యక్షులు కావలి నరేందర్, అధ్యాపకులు, రవికుమార్, లింగం, సుకుమార్, శివి , విద్యార్థి సంఘం నాయకులు, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

ఘనంగా సుష్మాస్వరాజ్ జయంతి

మిడ్జిల్ : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మాజీ కేంద్రమంత్రి సుష్మ స్వరాజ్ కీలక పాత్ర పోషించి తెలంగాణ రాష్ట్రం సాధించారని తెలంగాణ చిన్నమ్మగా మిగిలిపోయిన సుష్మ స్వరాజ్ ఆమె జ్ఞాపకాలు ఎప్పుడు స్థిర సాయిగా నిలిచిపోతాయని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు రాజేశ్వర్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి అన్నారు. సుష్మా స్వరాజ్ జయంతి సందర్భంగా మంగళవారం మండల కేంద్రంలో ఆమె చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కావాలి నరేందర్, నాయకులు శ్రీశైలం, నరేష్ చారి, రామకృష్ణ ,శేఖర్ నాగేష్ ,అశోక్ ,రాము ,తదితరులు పాల్గొన్నారు.

సైకిల్ తొక్కితే ఆరోగ్యం : డాక్టర్ మణి ప్రియ



మిడ్జిల్ : ప్రతి ఒక్కరూ సైకిలు తొక్కితే ఆరోగ్యంగా ఉంటారని బీపీ, షుగర్, దరి చేరవని డాక్టర్ మణి ప్రియ తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు సైకిల్‌తో అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహ్మద్ గౌస్ విద్యార్థులతో కలిసి సైకిల్ తొక్కారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ప్రతి ఇంట్లో సైకిల్ ఉండేదని పాఠశాలకు ఊర్లలకు వెళ్లాలంటే సైకిల్ పైన వెళ్లే వాళ్ళని అప్పుడు ప్రజలంతా ఆరోగ్యంగా ఉండేవారని తెలిపారు. మోటార్ సైకిల్, కారు,వాహనాలు నడపడం ద్వారా గ్రామాలలో కూడా కాలుష్యం ఏర్పడి ప్రజలు రోగాల బారిన పాడే ప్రమాదం ఉందన్నారు.సైకిల్ తో లాభాలు చాలా ఉంటాయని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకటయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ భీమయ్య, వార్డు మెంబర్ పర్వతాలు, వైద్య సిబ్బంది దేవయ్య, జంగయ్య, గీత,ఏఎన్‌ఎంలు ఆశ వర్కర్లు,

జడ్చర్ల : ప్రతి ఒక్కరూ రోజు గంట సేపు సైకిల్ తొక్కడం వల్ల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని జడ్చర్ల మున్సిపల్ చైర్ పర్సన్ దూరపల్లి లక్ష్మీ రవీందర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని అప్పర్ ప్రైమరీ స్కూల్ చేపట్టిన మెగా సైక్లోన్ కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపాల్ కౌన్సిలర్స్ బుక్క మహేష్, కుమ్మరి రాజు, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శివ కాంత్ ,డాక్టర్ సుదీప్ కుమార్ , నాయకులు పాలాది రాంమోహన్, కృష్ణా రెడ్డి , సెయింట్ పౌల్ స్కూల్ , సెయింట్ అగ్నేస్ విద్యార్థులు ఆరోగ్య సిబ్బంది,విజయ నర్సింగ్ కాలేజ్ విద్యార్థులు పాల్గొన్నారు.

వైయస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా బీడీ సామ్యుల్



నవ తెలంగాణ – మహబూబ్ నగర్

వైఎస్సార్ తెలంగాణ పార్టీ జిల్లా అధికార ప్రతినిధిగా జడ్చర్ల నియోజకవర్గానికి చెందిన సీనియర్ నాయకుడు బీడీ సామ్యుల్ నియమితులయ్యారు. ఈ మేరకు సామ్యుల్ ను జిల్లా అధికార ప్రతినిధిగా నియమిస్తూ వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు పార్టీ జిల్లా అధ్యక్షుడు మందడి సరోజ్ రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మంగళవారం బీడీ సామ్యుల్ మాట్లాడుతూ పార్టీ తన సేవలను గుర్తించి జిల్లా అధికార ప్రతినిధిగా బాధ్యతలు ఇచ్చినందుకు వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల, ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పరిశీలకుడు శ్రీనివాస్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మందడి సరోజ్ రెడ్డి, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఎమ్మెల్సీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి : కలెక్టర్



మహబూబ్ నగర్ : మహబూబ్ నగర్– రంగారెడ్డి– హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని తు.చ తప్పకుండా పాటించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి జి.రవి నాయక్ కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై మంగళవారం ఆయన జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్, ప్రవర్తన నియమావళి, పోలింగ్ కేంద్రాలు, తదితర అంశాలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. మహబూబ్ నగర్– రంగారెడ్డి– హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈనెల 16 న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని ,ఆరోజు నుంచి ఫిబ్రవరి 23 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, 24 న నామినేషన్ల పరిశీలన, 27 న నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందన్నారు. మార్చి 13వ తేదీన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్టు తెలిపారు. మార్చి 16 న ఓట్ల లెక్కింపు ఉంటుందని ఆయన వెల్లడించారు.ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పనిసరిగా పాటించాల్సిందిగా ఆయన కోరారు. ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన ందున వెంటనే వివిధ రాజకీయ పార్టీల సంబంధించిన జెండాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు అన్ని తీసి వేయాలని తాహసిల్దారులు, ఎంపీడీవోలకు తగు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రవర్తన నియమావళిలో ఉండే అన్ని అంశాలను నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు జిల్లాలో 13 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనుండగా, 3567 మంది ఓటర్లు ఉన్నట్లు తెలిపారు.సమావేశంలో మహబూబ్ నగర్ ఆర్డీఓ అనిల్ కుమార్ , మహబూబ్ నగర్ అర్బన్ తహసీల్దార్ పార్థసారథి, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ అఖిల ప్రసన్నజాఫర్, నేషనల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాయిబాబా, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ జిల్లా చైర్మన్ ఎం .సాయిబాబా, వై .విజయ కుమార్ రెడ్డి,టీఆర్ఎస్ నుంచి సత్యం యాదవ్ ,రాములు యాదవ్ ,సీపీఐ(ఎం) నుంచి ఏ.రాములు జీ .నరసింహులు, జి .రాజ్ కుమార్, సీపీఐ నుంచి బీఆర్ విల్సన్, బీజేపీ నుంచి మహేష్ కుమార్, ఎంఐఎం నుంచి మహమ్మద్ అబ్దుల్ హాది, సయ్యద్ సదాతుల్లా, వైఎస్ఆర్ సీపీ నుంచి బీ.డీ శామ్యూల్, బీఎస్పీ నుంచి లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

భూ కబ్జాదారులపై పీడీ చట్టం ప్రయోగిస్తాం

- ఫిబ్రవరి 7 దాడిలో పాత నేరస్తులు
- ఎస్పీ కే .నరసింహ



నవ తెలంగాణ– మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ జిల్లాలో వారసులను భయపెడుతూ భూకబ్జాలకు పాల్పడుతున్న వారిపై పిడి చట్టం ప్రయోగిస్తామని జిల్లా ఎస్పీ కే నరసింహ తెలిపారు. మంగళవారం సాయంత్రం ఎస్పీ కార్యాలయంలో ఫిబ్రవరి 7వ తేదీన బాయమ్మ తోట దగ్గర ఒక వ్యక్తిపై దాడి చేసి చంపడానికి ప్రయత్నించిన నేరస్తులను మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పట్టణానికి అతి సమీపంలో ఉన్న అల్లిపూర్ గ్రామ శివారులో ఒక భూమి విషయంలో గ్రూపుగా ఉన్న పాత నేరస్తుల మధ్య విభేదాలు వచ్చి ఈ దాడికి పాల్పడ్డారని వారు దాడిలో పాల్గొన్నవారు ఈ దాడిలో పాల్గొన్న వరు ఆరుగురు కాగా ప్రస్తుతం ఐదు మందిని ఈరోజు పాలమూరు యూనివర్సిటీ దగ్గర అరెస్టు చేయడం జరిగిందన్నారు.. వీరందరూ కూడా పాత నేరస్తులు రౌడీ శీటర్లుగా వివిధ నేరాలకు పాల్పడ్డారని తెలిపారు. వీరిపై టీడీ చట్టం పెడుతున్నట్లు వారు వెల్లడించారు. ఇకనుండి పట్టణంలో ఎవరైనా వారసును భయపెడుతూ భూకబ్జాలకు పాల్పడితే వారిపై ఈ చట్టాన్ని ప్రయోగిస్తామని హెచ్చరించారు. నిందితులను చాకచక్యంగా తక్కువ సమయంలో పట్టుకున్న ఇద్దరు ఎస్ఐలను డీఎస్పీని ఆయన అభినందించారు.

సమస్యలు పరిష్కారం కానీ సర్వసభ్య సమావేశాలేందుకు ? : సర్పంచ్

నవతెలంగాణ– బాలానగర్

ప్రతి మూడు నెలలకు ఒకసారి జరిగే మండల సాధారణ సర్వసభ్య సమావేశం మంగళవారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో మండల అధ్యక్షురాలు కమల అధ్యక్షతన జరిగింది. సర్వసభ్య సమావేశానికి పలువురు అధికారులు హాజరయ్యారు.ఈ సందర్భంగా బాలనగర్ సర్పంచ్ విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి మండల సర్వ సభ్య సమావేశంలో సమస్యలు సభ్యుల దృష్టికి తెచ్చిన ఎంతకీ సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. అమ్మపల్లి లో విద్యుత్ షాక్‌తో 30 మూగజీవాలు మృతి చెందాయని సర్పంచ్ తెలిపారు. మండల కేంద్రంలో ఐరన్ కరెంటు పోలను తొలగించాలని నీటి సమస్య తీర్చాలని పలు సార్లు అధికారులకు దృష్టికి తెచ్చిన పట్టించు కోవడంలేదని ఆమె అన్నారు. విద్యుత్ అధికారులు ఇష్టానుసారంగా విద్యుత్ సరఫరా చేస్తున్నారని సమయపాలన పాటించాలని సర్పంచులు కోరారు. విద్యుత్ సరఫరా చేయడంతో తాగునీటికి తీవ్ర ఇబ్బంది కలుగుతుందని పలువురు సర్పంచులు సభ దృష్టికి తెచ్చారు. మన ఊరు .మన బడి కార్యక్రమం జిల్లాలోనే మండల పరిధిలోని చెద్దంగుల గడ్డ తండాలో నిర్మించి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ ఆరు లక్షల గాను ఒక లక్ష రూపాయలు వచ్చాయని గ్రామ సర్పంచ్ రవి నాయక్ అన్నారు. ఇలా చేస్తే తెచ్చిన అప్పులు ఎలా తీర్చాలని సభ దృష్టికి తెచ్చారు కొన్ని గిరిజన తండాలలో మన ఊరు మనబడి కార్యక్రమం మరుగుదొడ్లు నిర్మించకపోయినప్పటికీ బిల్లులు మాత్రం వారికి వచ్చాయని తమకు ఎందుకు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులు తక్కువ విద్యార్థులు ఎక్కువగా ఉన్నప్పటికీ ఉపాధ్యాయులను కేటాయించాలని ప్రజావాణిలో జిల్లా కలెక్టరుకు మండల శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఉపాధ్యాయుల నియమించకపోవడంతో విద్య ఎలా సాగుతుందని చెన్నంగుల గడ్డ సర్పంచ్ రవి నాయక్ ,సర్పంచ్ మల్లేష్ యాదవ్ ఈరన్న పల్లి సర్పంచ్ పట్నం రాజు అన్నారు. ఐదు క్లాసులకు ఒకే ఉపాధ్యాయురాలు ఉండటంతో ఎలా విద్య అభ్యసిస్తారని వారు అన్నారు. ముత్యాల జడ్పీహెచ్ఎస్ హైస్కూల్లో 18 మంది ఉపాధ్యా యుల గాను ఎనిమిది మంది ఉండటంతో విద్య ఎలా సాగుతుందన్నారు. పరీక్షల దగ్గర వచ్చాయని మల్లేష్ యాదవ్ సభ దృష్టికి తెచ్చారు. ఈ సమావేశంలో జీసీసీ చైర్మన్ వాలియనాయక్,జెడ్పీటీసీ జరుకుల కళ్యాణి, మండల ఉపాధ్యక్షులు వెంకట చారి తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో నజీరుద్దీన్, పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్ రెడ్డిని గెలిపించాలి : టీఎస్ యూటీఎఫ్



మిడ్జిల్ : ఉపాధ్యాయ సమస్యల కోసం విద్యారంగ వికాస కోసం ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడే నాయకుడు టీఎస్ యూటీఎఫ్ బలపరిచిన మహబూబ్‌నగర్ రంగారెడ్డి హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి మాణిక్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు కృష్ణయ్య, టీఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ నరసింహులు ఉపాధ్యాయులను కోరారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని వస్పుల,అయ్యవారిపల్లి, బోయిన్పల్లి, మిడ్జిల్ జిల్లా ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులను, కళాశాల,కస్తూర్బా, పాఠశాల ప్రచారంలో భాగంగా వారు మాట్లాడారు. ప్రవేట్ సంఘ సంస్కరణ కాపాడడానికి ప్రైవేట్ కార్పొరేట్ శక్తులను నిరోధించాలంటే మాణిక్ రెడ్డి గెలవాలని ఉపాధ్యాయులకు కోరారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మన్యం మండల ప్రధాన కార్యదర్శి వెంకటయ్య జడ్చర్ల మండల ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ,బీజేపీ ప్రభుత్వాలను ఇంటికి సాగనంపాలి : ఎర్ర శేఖర్



నవ తెలంగాణ– మిడ్జిల్

ప్రజల సమస్యలను విస్మరించిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలైన బీఆర్ఎస్, బీజేపీ, ప్రభుత్వాలను ఇంటికి పంపించే సమయం వచ్చిందని మతాల పేరుతో కులాల పేరుతో ప్రజల మధ్యలో చిచ్చు పెడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలే ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పీసీసీ ఉపాధ్యక్షులు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేకర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. గడపగడపకు కాంగ్రెస్ హాత్ సే హా త్ జోడు యాత్రకు మద్దతుగా మంగళవారం మండలంలోని వాడియాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి , ఉమ్మడి మండల్ మాదారం సర్పంచి నిఖిల్ రెడ్డి, స్థానిక నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మాజీ సర్పంచ్ వెంకటేష్ గౌడ్ ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇల్లు కనిపిస్తున్నాయి తప్ప డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎక్కడ కూడా కట్టించలేదని తెలిపారు. నేటికీ వాడియాల గ్రామంలో పూరి గుడిసెల్లో మరియు మట్టి మధ్యలో పేద ప్రజలు ఉన్నారని టిఆర్ఎస్ అధికారంలోకి వస్తే పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తామని 8 సంవత్సరాలు గడుస్తున్న ,పేద ప్రజలకు ఎందుకు ఇల్లు కట్టివ్వలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎస్సీ కమిటీ హాల్లో మంజూరు అయితే నేటికీ కూడా పూర్తి చేయక పోవడం దళితుల పట్ల ఎమ్మెల్యేకు ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుం దన్నారు. 32 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నాణ్యత లేకుండా ఎలా నిర్మిస్తారని పేదల ఇల్లు అంటే ఇలానే ఉంటాయని వారు ప్రశ్నించారు. ఎనిమిది సంవత్సరాల నుంచి ఏ ఒక్క గ్రామంలో కూడా డబల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ, 5 లక్షల రూపాయలతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, 500లకే సిలిండర్ గ్యాస్, అందిస్తామని తెలిపారు.నిత్యవసర ధరలు పెంచి పేదలపై పెనుభారం మోపిన కేంద్రస ప్రభుత్వాలకు త్వరలో తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గౌస్ రబ్బాని, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాయిలు, మున్నూరు సర్పంచి జంగయ్య, మాజీ సర్పంచులు శంకర్‌నాయక్, వెంకటేష్ గౌడ్, కంచనపల్లి నరసింహులు, పాండు, రైతు సంఘం మండల నాయకులు మల్లికార్జున రెడ్డి, ఉమ్మడి మండల్ జేఏసీ కన్వీనర్ వాడియాల విజయ్ కుమార్ మాదిగ, నాయకులు, శ్రీనివాస్ గౌడ్ బీర్ల మల్లయ్య, ప్రదీప్ రెడ్డి,బొర్రా రవికుమార్, బసవరాజు, మహేష్ ,సాయికుమార్, శ్రీనివాసులు, రమేష్, మహేష్ రామకృష్ణ, లాలు, తదితరులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు మంత్రి అభినందన



వనపర్తి : ఇంటర్నేషనల్ రెండో మార్షల్ ఆర్ట్స్ కరాటే విభాగంలో ప్రతిభ కనబరిచి పథకాలు సాధించిన కరాటే విద్యార్థులను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం అభినందించారు. న్యూ డ్రాగన్ ఫైటర్స్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రెండో ఇంటర్నేషనల్ ఓపెన్ టు ఆల్ స్టైల్స్ కరాటే అండ్ కుంగ్‌ఫూ ఛాంపియన్షిప్ 2023ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో వనపర్తికి చెందిన న్యూ మంగుస్ కొంగుపు విద్యార్థిని విద్యార్థులు పలు విభాగాలలో విజయం సాధించి పతకాలు సాధించారు. కట్ ఆఫ్ విభాగంలో 12 సంవత్సరాలలోపు విద్యార్థులు హర్షిణి, హరిణి గోల్డ్ మెడల్ సాధించారని మాస్టర్ రాము తెలిపారు. అదే కట్ ఆఫ్ 12 సంవత్సరాల లోపు బాలుర విభాగంలో కె తేజ నాయుడు గోల్డ్ మెడల్, ఫైట్ విభాగంలో నవీన్ గోల్డ్ మెడల్, భాను ప్రకాష్ సిల్వర్ మెడల్, ఫిరోజ్, అభి బ్రాంచ్ మెడల్స్ సాధించారన్నారు. విజయం సాధించిన కరాటే విద్యార్థులను మంత్రితో పాటు మాస్టర్ రాము, వజిరాల రమేష్ తదితరులు అభినందించారు.

పీహెచ్‌సీలో హెల్త్ మేళా



పెబ్బేరు : ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం హెల్త్ మేళాలో భాగంగా సోమవారం సైకిల్‌ర్యాలీ నిర్వహించారు. వైద్యాధికారి రాకేష్‌రెడ్డి వ్యాయామం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ డాక్టర్ చంద్రశేఖర్, హెల్త్ సూపర్వైజర్ వెంకట సుబ్బమ్మ, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, డాటా ఎంట్రీ ఆపరేటర్ రాజేష్ గౌడ్, ఏఎన్ఎంలు వెంకటమ్మ, శారద, ఫార్మాసిస్ట్ కుమారి, ఆశా కార్యకర్తలు, పాఠశాల విద్యార్థులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



కొత్తకోట : కొత్తకోట మండలం కనిమెట్టలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్న అబ్దుల్లా ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, బీఆర్ఎస్ అధ్యక్షుడు కోటీశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. అనంతరం మైబు స్వామి పెద్ద దర్గా నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా దర్గా నిర్వాహకులు నూర్జహాన్ కాసిం, బందెన్న స్వామి పనులను నాణ్యవంతంగా నిర్వహించి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు కోటేశ్వర్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మన్నెంకొండ, మాజీ సర్పంచ్ బాలయ్య, గ్రామ నాయకులు మందకృష్ణ కుమార్ (అడ్వకేట్), యూత్ నాయకులు మంద చింటూ, డైమండ్ వెంకటేష్, మంద మల్లేష్, మంద కురుమూర్తి, అజ్జకొల్ భరత్, మన్నెంకొండ, కావాలి అంజి, జమ్ములన్న, కరీం, శాలి, పెద్ద అబ్దుల్లా, బాబర్ , మైరామ్, ఫాతిమా, జిలేక, లింగమ్మమౌలాలి మైనార్టీ సోదరులు, మహిళలు, పార్టీ నాయకులు ,వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

ఇంటి పన్ను చెల్లించాలి : మున్సిపల్ కమిషనర్



అమరచింత : బకాయి పడ్డ ఇంటి పన్ను, నల్లా బిల్లులను వెంటనే చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఖాజా అన్నారు. మంగళవారం అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని పురపాలక సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరుగుతూ బకాయిలో ఉన్న ఇంటి పన్ను, నల్లా బిల్లులను వెంటనే చెల్లించాలంటూ ఇంటింటినీ సందర్శించారు. పట్టణంలో 2023 సంవత్సరానికి గాను బకాయిలో ఉన్న ఇంటి పన్నులు, నల్లా బిల్లులు చెల్లించాలని, లేనిపక్షంలో వారి ఇంటి నల్లా కనెక్షన్లను తొలగించేందుకు రంగం సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులు వెంటనే చెల్లించి పురపాలక సంఘానికి సహకరించాలని కోరారు. ఆయన వెంబడి పురపాలక సిబ్బంది , ఎం ప్రభాకర్ ఉన్నారు.

'కంటివెలుగు'ను సద్వినియోగించుకోవాలి

వీపనగండ్ల: కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ అధికారి సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటివెలుగు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. పరీక్ష చేయించుకున్న వారి రికార్డులను పరిశీలించారు. కంటి వెలుగు కార్యక్ర మానికి లబ్దిదారులు ఎక్కువ హాజరయ్యేటట్లు అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు అనంతరం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన నర్సరీని సందర్శించి మొక్కలను పరిశీలించారు. మొక్కలకు స్ప్రే చేయాలని పంచాయతీ కార్యదర్శి, సిబ్బందికి సూచించారు. మన ఊరు – మన బడిలో మిగిలిన పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కథలప్ప , మండల వైద్యాధికారి వంశీకృష్ణ , డాక్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు.

పోలీసుల బందోబస్తు మధ్య హద్దుల ఏర్పాటు

పానగల్ : మండలంలోని కేతేపల్లిలో సర్వేనెంబర్ 627లో 320 మంది లబ్ధిదారులకు ఇచ్చిన ఇళ్ల స్థలాల భూమి సరిహద్దుల నిర్ణయం మంగళవారం పోలీసుల బందోబస్తు మధ్య జరిగింది. సర్వే నెంబర్ల రైతులు అభ్యంతర పెట్టడంతో కొంతకాలంగా సరిహద్దు వివాదం నెలకొంది.కొల్లాపూర్ ఎమ్మెల్యేబీరం హర్షవర్ధన్‌రెడ్డి హద్దులు నిర్ణయి ంచాలని తాహసీల్దార్ యేసయ్యను గతంలో ఆదేశించారు. సర్వేయర్ భూమి హద్దులు నిర్ణయించారు. పక్క పొలం రైతులు అంగీకరించలేదు. మళ్లీ ప్రభుత్వం సర్వేయర్‌తో సర్వే చేయిస్తామని ఆపారు. మంగళవారం ప్రభుత్వ సర్వేలతో సర్వే చేయించగా గత హద్దులే నిర్ధారించారు. అప్పటికి సరిహద్దుల్లో జెండాలు పాతకుండా అభ్యంతరపెట్టడంతో ఏఎస్ఐ, కానిస్టేబుల్ స్థలం దగ్గర చేరుకొని బందోబస్తు మధ్య పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ , సీపీఐ నాయకులు , లబ్ధిదారులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ ప్రకటనపై హర్షం

కందనూలు : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న 1654 గెస్ట్ లెక్చరర్ల కడుపు నింపేలా 12 నెలల పూర్తి వేతనం అమలు అయ్యేలా చూడాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని ఆదేశించడం పట్ల అతిథి అధ్యాపక సంఘం (1145) రాష్ట్ర నాయకులు సదానందం గౌడ్ , నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కావలి కృష్ణ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 405 ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గత 8 సంవత్సరాలుగా సమర్థవంతంగా పనిచేస్తున్న 1654 గెస్ట్ లెక్చరర్లను ప్రతి సంవత్సరం ఆటో రెన్యూవల్ చేయాలని అదే విధంగా అతిథి అధ్యాపకులకు కన్సాలిడేటేడ్ 12 నెలల వేతనం అమలు చేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే రాజేందర్ అసెంబ్లీలో ప్రస్తావించగా దానికి సమాధానంగా సీఎం కేసీఆర్ మా మిత్రుడు రాజేందర్ చెప్పిన ప్రకారం తప్పకుండా చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవిందర్ రెడ్డి ,కోశాధికారి భీమేష్ ,ఉపాధ్యక్షులు బాల్ రాజ్ పాల్గొన్నారు.

ఎన్నికల కోడ్‌ను పకడ్బందీగా అమలు చేయాలి

- అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్

ధరూర్ : మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ టీచర్స్ ఎన్నికల మోడల్ కోడ్ ను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ అపుర్వ్ చౌహాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశం హాలులో రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో 11 పోలిగ్ స్టేసన్‌లు ఉన్నాయని, పోలింగ్ స్టేషన్ల వారీగా మీకేమైనా అభ్యాంతరాలు ఉంటే చెప్పాలన్నారు. ఎలా ంటి అభ్యాంతరాలు లేవని తెలిపారు.సమావేశంలో తాహసీల్దారు గద్వాల్ వెంకటేష్, సీ.సెక్షన్ సూపరింటెండెంట్ వరలక్ష్మి, బీఆర్ఎస్ మహబూబ్, వైఎస్ ఆర్‌టీపీ అతికుల్ రహమాన్, ఐ ఎన్‌సీ అలేక్జెందర్ , బీఎస్పీ మహెందర్ కుమార్ , సీపీఐవెంకట స్వామి , సీపీఎం ఆంజనేయులు పాల్గొన్నారు

పీఆర్‌టీయూటీఎస్ గెలుపే ఉపాధ్యాయుల గెలుపు

- జిల్లా ప్రధాన కార్యదర్శి వై. జనార్దన్

ఊట్కూర్ : పీఆర్‌టీయూటీఎస్ గెలుపే ఉపాధ్యాయుల గెలుపు అని పీఆర్‌టీయూటీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై జనార్దన్ రెడ్డి అన్నారు. ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం ఉట్కూర్ లోని జెడ్పీహెచ్ఎస్ బాలుర బాలిక పాఠశాల, చిన్నపొర్ల, బిజ్వార్ ,పులి మామిడి జెడ్పీహెచ్ఎస్, కేజీబీవీ తదితర ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు.. జిల్లా ప్రధాన కార్యదర్శి, జిల్లా గౌరవ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఆర్.చంద్రశేఖర్ రెడ్డి, మండల అధ్యక్షులు కె.శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి,జిల్లా అసోసియేట్ అధ్యక్షులు అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నోడల్ అధికారులను త్వరలో నియమిస్తాం

- కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

నవతెలంగాణ - వనపర్తి

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా జిల్లా స్థాయిలో నోడల్ అధికారుల నియామకం త్వరలోనే పూర్తి చేస్తామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నుంచి మహబూబ్ నగర్-రంగారెడ్డి- హైదరాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో జీహెచ్ఎంసీ కమిషనర్, ఎంఎల్ సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి డీ ఎస్. లోకేష్ కుమార్ జిల్లా కలెక్టర్లతో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణపై గూగుల్ మీట్ ద్వారా మాట్లాడారు. తుది పోలింగ్ కేంద్రాల ఖరారు, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన ఏర్పాట్లు , బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఎన్నికల సామాగ్రీ, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలకు సంబంధించిన ఏర్పాట్లపై కలెక్టర్లతో చర్చించారు. అలాగే నోడల్ అధికారుల నియామకంపై మాట్లాడుతూ బ్యాలెట్ పేపర్ ,కోవిడ్ నిబంధనలను పాటించడం, వెబ్ కాస్టింగ్, ఎన్నికల సిబ్బం దికి శిక్షణ, ఎంసీసీ, లా అండ్ ఆర్డర్ ,మీడియా , పోస్టల్ బ్యాలెట్, ట్రాన్స్పోర్ట్ నోడల్ అధికారుల నియామకాన్ని తక్షణమే చేపట్టాలన్నారు. ప్రతిరోజు ఎంసీసీపై నివేదికలు పంపాలన్నారు. ఓటర్ జాబితా పై వచ్చిన అభ్యంతరాలన్నీ వెంటనే పరిష్కరించాలని అన్నారు. అనంతరం కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు నోడల్ అధికారుల నియామకంతో పాటు బ్యాలెట్ పేపర్లు ఎన్నికల సమావేశం కేంద్రాల ఏర్పాటు వంటి వాటిపై త్వరలోనే చర్యలు తీసుకుంటామని వివరించారు.



బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తా

- జిల్లా ప్రధానకార్యదర్శిగా ఎం బాల్యానాయక్



పానగల్ : తనకు అప్పగించిన బాధ్యతను విధిగా పాటిస్తానని జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. బాల్యానాయక్ అన్నారు. మంగళవారం తెలంగాణ గిరిజన సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాన్‌గల్ మండలం తెల్లరాళ్లపల్లిలో ఫిబ్రవరి12 ,13 తేదీలలో జరిగిన తెలంగాణ గిరిజన సంఘం మహాసభలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధా న కార్యదర్శిగా తనను ఏకగ్రీవంగా ఎన్నుకు న్నట్లు తెలిపారు. 1999లో ఆంధ్ర ప్రదేశ్ ఉమ్మడి రాష్ట్రంలో గిరిజన సంఘం ఏర్పడినప్పటి నుంచి ఇ ప్పటికీ 25 సంవత్సరాల నుంచి సంఘంలో పని చేస్తూ అనేక పోరాటాలు నిర్వహించినట్లు పేర్కొ న్నారు. గిరిజనుల కోసం రాజీలేని పోరాటం చేస్తూ గిరిజన సంఘాన్ని నిర్మాణం చేయడానికి ఎంతో కృషి చేసినట్లు పేర్కొన్నారు. నాటి నుంచి నేటివరకు గిరిజనుల సంక్షేమం కోసం రాజీలేని పోరాటం చేస్తూ వస్తున్నట్లు వివరించారు. వనపర్తి జిల్లాలో పోడు భూములు, స్థానిక సమస్యల పరిష్కారం కోసం ఎన్నో పోరాటాలు చేయడంతో రాష్ట్ర కమిటీ గుర్తించి జిల్లా ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించారన్నారు. రాష్ట్ర, జిల్లా కమిటీలు అప్పగి ంచిన బాధ్యతలను సక్రమంగా నిర్వహి స్తామ న్నారు. గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్య లపై మహా సభలో తీసుకున్న నిర్ణయాన్ని దశల వా రీగా పోరా టాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజలకిచ్చిన హామీలని అమలు చేసేదాకా పోరాటం కొనసాగిస్తామని పిలుపు నిచ్చారు. మార్చి 1,2,3, తేదీలలో రాష్ట్ర మహా సభలు మిర్యాలగూడలో నిర్వహించనున్నట్లు పేర్కొ న్నారు. మిర్యాలగూడలో జరిగే రాష్ట్ర మహాసభలకు వనపర్తి జిల్లా నుంచి గిరిజనులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

విద్యార్థినులకు అల్పాహారం



అమరచింత : మక్తల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువనేత ఎన్ఆర్ఐ పోలీస్ చంద్రశేఖర్‌రెడ్డి విద్యార్థినులకు అల్పాహారాన్ని అందజేశారు. మంగళవారం అమరచింత మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినులకు అల్పాహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా ఉదయం పూట అల్పాహారాన్ని ఒక నెల రోజులపాటు అందిస్తానని హామీ ఇచ్చి అందజేసినట్లు పేర్కొన్నారు. పదో తరగతిలో విద్యార్థినులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.అల్పాహారాన్ని విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జుబేర్ అహ్మద్, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, మాజీ ఎంపీటీసీ మహంకాళి విష్ణు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు విష్ణువర్ధన్ యాదవ్, మా నాస్, తోఫిక్, అయూబ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించాలి

- జిల్లా మానిటరింగ్ అధికారి మహానంది



ఆత్మకూర్ : పాఠశాలలో అమలవుతున్న ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం ద్వారా పిల్లల్లో విద్యా సామర్థ్యాలను పెంపొందించాలని జిల్లా అకాడమీక్ మానిటరింగ్ అధికారి మహానంది సూచించారు. మంగళవారం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల్లో సము దాయ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి జిల్లా అకాడమీక్ మానిటరింగ్ అధికారి సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. భాష,గణిత భావనలు అభివృద్ధి పర్చాల న్నారు. పాఠశాలలో ప్రాక్టీస్ అంశాలను కాంప్లెక్స్ సమావేశాలలో అందరికీ ఆ అంశాలను ఒకరికొకరూ పంచుకొని పాఠశాలల్లో విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించుటకుకృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు పాఠశాల సమయ పాలన విధిగా పాటించాలన్నారు. ఈ సందర్భంగా ఇటీవల ఒక పాఠశాలలో కలెక్టర్ సందర్శించిన విషయాన్ని ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధి కారి భాస్కర్ సింగ్, కాంప్లెక్స్ ప్రధానోపా ధ్యాయులు విష్ణువర్ధన్ రెడ్డి, కాంప్లెక్స్ కార్యదర్శి డీ శ్రీనివాసులు, సీఆర్పీలు , వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కులాంతర వివాహాలను ప్రోత్సహిద్దాం

- డాక్టర్ మురళీధర్
- కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో

ఆదర్శ వివాహితులు అభినందన సమ్మేళనం



వనపర్తి: కులాంతర వివాహాలను ప్రోత్సహించి కుల నిర్మూలనకు బాటలు మనమే వేయాలని ప్రముఖవైద్యులు డాక్టర్ మురళీధర్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలోని టి ఎన్ జి ఓ కార్యాలయంలో కేవీపీఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు భగత్ అధ్యక్షతన కుల, మతాంతర వివాహాలు చేసుకున్న ఆదర్శ దంపతులను డాక్టర్ మురళీధర్ అభినందిస్తూ సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ భారతదేశం నిచ్చెన మెట్ల కులవ్యవస్థ కలిగిన దేశమని కులవివక్ష అంటరానితనం పోయి సామాజిక సమానత్వం రావాలంటే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన మాటలు కులాంతర వివాహాల ద్వారా కుల నిర్మూలనకు అవకాశం ఉందన్నారు. ఆయన చూపిన మార్గంలో సామాజిక ఆర్థిక సమానత్వం, కులవివక్ష, దోపిడీ పీడన లేని సమాజ నిర్మాణానికి ఇలాంటి కులాంతర వివాహాలు దోహదం చేస్తాయన్నారు. కాబట్టే సమాజంలో ఆదర్శ జంటలకు గౌరవం ఉందని ఆయన అభినందించారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ మాట్లా డుతూ కులాంతర వివాహాలు చేసు కున్న వారికి ప్రభుత్వాలు ప్రోత్స హకాలు ఇవ్వాలన్నారు. ఈ సందర్భం గా కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. కులాంతర వివాహం చేసుకున్న వారికి కులాంతర రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ఐదు ఎకరాల భూమి, డబుల్ బెడ్రూం అవకాశాలు కల్పించాలన్నారు. కుల మతాంత వివాహం చేసుకున్న వారికి ప్రత్యేక రిజర్వేషన్ సౌకర్యం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు గంధం నాగరాజు, ప్రజాకవి జనజ్వాల, కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు వెంకట్రాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డీ బాల్‌రెడ్డి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు గణేష్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు రాము, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి గద్వాల సాయి లీల, కేవీపీడీ జిల్లా నాయకులు డి చంద్రశేఖర్, మల్లెపు నరసింహ, మల్లెపు రవి, జి మల్లేష్, చింతకుంట స్వామి, మధు ఆదర్శ వివాహాలు చేసుకున్న జంటలు పాల్గొన్నాయి..

సమస్యలు పరిష్కరించకపోతే ఉద్యమం ఉధృతం

కందనూలు : తమ డిమాండ్లను నెరవేర్చకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమం ఉధృతంగా చేస్తామని యూనియన్ జిల్లా జనరల్ సెక్రెటరీ మిద్దె శ్రీను పేర్కొన్నారు. మంగళవారం తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ హెచ్ 82 పిలుపు మేరకు నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా డివిజన్ ఆఫీసుల ముందు భోజనం విరామం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ డివిజన్ ఆఫీస్ ఎదుట చేపట్టిన ధర్నాలో ఆయన మాట్లాడారు. 29 డిమాండ్లను నెరవేర్చాలని యాజమాన్యానికి గతంలో వినతి పత్రం ఇచ్చామన్నారు. కంపెనీ నాయకులు దశరథం రవి జిల్లా నాయకులు రాజ్ కుమార్ రామకృష్ణ డివిజన్ నాయకులు ప్రభాకర్ పరశురాం, సబ్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా మలాలమ్మ తల్లి బోనాలు

అచ్చంపేట రూరల్ : అచ్చంపేటలో జరిగిన మల్లలమ్మ తల్లి బోనాలు వైభవంగా జరిగాయని దేవస్థాన కమిటీ అధ్యక్షులు పారాసాని రమ్యకాంత్ మంగళవారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమిటీ అధ్యక్షుడు రమాకాంత్ ఇంటినుంచి పెద్దబోనం ఊరేగింపుతో బయలుదేరి దే వాలయానికి చేరుకొని అమ్మవారికి బోనం సమర్పించామన్నారు. రాష్ట్ర మేదర సంఘం నాయకులు జర్నలిస్టు తోకల యాదగిరి దంపతులు, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షుడు తిరుపతయ్య, కోశాధికారి పోలేపల్లి చంద్ర రాజు, ప్రచార కార్యదర్శి పారసాని కొండలయ్య, రంగారెడ్డి జిల్లా కోశాధికారి యలమల యాద గిరి, రాజకీయ వేదిక అధ్యక్షులు కోన రాము, నాయకులు పాల్గొన్నారు.

అమర జవానులకు ఘన నివాళి



పెబ్బేర్ : పుల్వామ దాడిలో అమరులైన జవానులకు పట్టణ యువకుల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెబ్బేర్ పట్టణంలో 150మీటర్ల జాతీయ జెండాను మున్సిపల్ కార్యాలయం నుంచి సుభాష్ చంద్రబోస్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు.సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో రౌండప్ చేసి 3.15 గంటలకు జాతీయ గీతాన్ని ఆలపించి జవానుల ఆత్మకు శాంతికలగాలని నివాళులర్పించారు. రెండునిమిషాల పాటు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో పెబ్బేరు పట్టణ నాయకులు మజీద్, ఆఫ్రోజ్, జకీర్ సాయి,అరిఫ్ మస్తాన్,ఆమెర్, విద్యార్థులు స్కూల్,కాలేజ్ యజమానులు పాల్గొన్నారు.

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



పెబ్బేరు : యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యమని సామాజికవేత్త అక్కమ్మ అన్నారు. మంగళవారం పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ కౌన్సిలర్, సామాజిక వేత్త అయిన మంద అక్కమ్మ పాఠశాల విద్యార్థులకు యోగా శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే యోగాసనాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. పాఠశాల విద్యార్థి, విద్యార్థినులు యోగాసనాలను అభ్యసించుట ద్వారా మానసిక వికాసంతో పాటు ఆరోగ్యాన్ని పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

రూ.5లకే భోజనం ఏర్పాటు హర్షణీయం



వనపర్తి : హరే రామ .. హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్లో రైతులందరికీ ఐదు రూపాయలకే భోజనం ఏర్పాట్లు చేయిస్తానని చెప్పినా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డికి రైతుసంఘం జిల్లా కార్యదర్శి పరమే శ్వర చారి మంగళవారం ఒకప్రకటనలో సంతోషం వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డు లో రైతుల సమస్యలు పరిష్కారం చేసేం దుకు మంత్రి చర్యలు తీసుకో వాలని ఈ సందర్భంగా కోరారు. మార్కెట్‌కు ధాన్యాన్ని తీసుకువచ్చే రైతుల కు భోజన వసతితో పాటు తాగునీటి సౌకర్యం, విశ్రాంతి గదుల ఏర్పాటు, డిజిటల్ కాంటాలు ఏర్పాటు, ధాన్యం కొనుగోలులో మోసాలను అరికట్టేందుకు కృషి చేయాలని కోరారు. రాష్ట్రంలోని రైతులందరికీ ఇటీవల ప్రకటించిన బడ్జెట్లో రూ. 90 వేల వరకు రుణమాఫీ చేస్తామని సీఎం చెప్పారని, అలా కాకుండా ఒక్కో రైతుకు లక్ష రూపాయల వరకు అసలు వడ్డీతో కలిపి ఒకేసారి రుణమాఫీ చేయాలని విజ్ఞప్తి చేశారు. వనపర్తి వ్యవసాయ మార్కెట్లో రైతులు తెచ్చిన పంటను కొనుగోలు చేసిన వ్యాపారస్తులు కొందరు రైతులకు తక్ పట్టీలు ఇవ్వకుండా తెల్ల పేపర్ పై రాసిస్తూ ఇష్టం వచ్చిన విధంగా కమీషన్ తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ రోజు పంట రేట్లు ఆ రోజు బోర్డుపై నూటికి ఎంత కమిషన్, హమాలీ చార్జీ ఎంత, చాటకూలి ఎంత అనేదాన్ని బోర్డుపై రాయాలని సూచించారు. రైతు సంఘం సభ్యులను కమిటీలో స్థానం కల్పించాలని కోరారు. పై విషయాలపై మంత్రి స్పందించి, అక్రమాలకు ప్రోత్సహించిన వారిపై చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా రైతు సంఘం డిమాండ్ చేస్తున్నట్లు పేర్కొన్నారు.

వ్యక్తి రిమాండ్



ఆత్మకూర్ : బైక్‌ను అపహరించి పట్టుబడ్డ వ్యక్తిని రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై మహేష్‌గౌడ్ తెలిపారు. పట్టణంలో గత కొన్ని రోజుల కిందట అపహరణకు గురైన ద్విచక్ర వాహనం అలంపూర్ ప్రాంతానికి చెందిన ఇబ్రహీం ద్విచక్ర వాహనాన్ని నడుపుతుండగా పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా పట్టుబడినట్లు తెలిపారు. బైక్ దొంగలించబడినట్లు గుర్తించి ఆ వ్యక్తిని రిమాండ్‌కు పంపినట్లు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

వీపనగండ్ల : మండల కేంద్రానికి చెందిన పోతుల సవరమ్మ వృద్ధాప్య కారణంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు మంగళవారం నివాసానికి వెళ్లి సౌరమ్మ భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. సర్పంచ్ నరసింహ రెడ్డి , మాజీ సర్పంచ్ పుట్ట గంగిరెడ్డి , బసవరాజ్ గౌడ్ , గోపి , బోయ మహేష్ , కృష్ణ, కురువ సాయి , నరేందర్ రెడ్డి, రామచంద్ర రెడ్డి , కృష్ణ యాదవ్ , బీచ్పల్లి యాదవ్ పాల్గొన్నారు.



శివ స్వాములకు అల్పాహారం పంపిణీ

• ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ ఫయాజుద్దీన్



నవతెలంగాణ- తెలకపల్లి

మహాశివరాత్రి పర్వదినాలలో భాగంగా సుదూర ప్రాంతాల నుంచి శ్రీశైలం కాలినడకన వెళ్తున్న శివస్వాములకు మంగళవారం మండలంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ చేసినట్లు జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ షేక్ ఫయాజుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ఎస్సైలు గోవర్ధన్, బాలవర్ధన్, సిబ్బంది నాగార్జున, ముజఫర్, స్వప్న, మండల గౌడ సంఘం అధ్యక్షుడు వేముల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అచ్చంపేట రూరల్: మహాశివరాత్రి పర్వదినాలలో భాగంగా సుదూర ప్రాంతాల నుంచి శ్రీశైలం కాలినడకన వెళ్తున్న శివ స్వాములకు పట్టణంలోని సాయినగర్ మున్సిపల్ కౌన్సిలర్ సుంకరినిర్మలబాలరాజ్ దంపతులు నిర్వహిస్తున్న అన్నదాన శిబిరాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ప్రారంభించి అనంతరం స్వాములకు దగ్గర ఉండి అన్నదానం, అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు పోకల మనోహర్, మాజీ పురపాలక చైర్మన్ కేతావత్ తులసి రామ్‌నాయక్, కౌన్సిలర్ సోమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

19న మహాసభను జయప్రదం చేయండి

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

మండలంలో 19న జరిగే గిరిజన మహాసభను జయప్రదం చేయాలని గిరిజన సంఘం, మండల కార్యదర్శి హరీష్ నాయక్ గిరిజనులకు మంగళవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజన హక్కులను కాలరాస్తున్నాయన్నారు. 2023 బడ్జెట్లో గిరిజనులకు మొండిచేయి చూపించారని విమర్శించారు. అసెంబ్లీలో గిరిజనులకు 11 లక్షల పోడు భూమి హక్కు పత్రాలు ఇస్తానన్నారని వాటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సమస్యల సాధనకు గిరిజనులందరూ ఒక తాటిపై వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. 19వ తేదీన జరిగే మహాసభకు గిరిజనులు పెద్ద ఎత్తున పాల్గొని సభను విజయవంతం చేయాలని గిరిజనులకు పిలుపునిచ్చారు.

డిజిటల్ లావాదేవీలపై అవగాహన



నవతెలంగాణ -కందనూలు

సరైన ఆర్థిక వ్యవహారాలే మిమ్ములను మోసపోకుండా కాపాడుతుందని లీడ్ బ్యాంకు మేనేజర్ కౌశల్ కిషోర్‌పాండే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని లీడ్‌బ్యాంకు ఆధ్వర్యంలో ఫైనాన్షియల్ లెటరసీ వారోత్సవాల్లో డిజిటల్ లావాదేవీలపై, వగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఈ నెల13 నుంచి 17వరకు లిటరసీ క్యాంపులు నిర్వహించి సైబర్‌నేరాలు, యాప్‌ల ద్వారా రుణాల జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. మంచి ఆర్థిక అలవాటు మిమల్ని కాపాడుతుందన్నారు. డిజిటల్ లావాదేవీలతో ప్రజలు జాగ్రత్తగా ఉండా లన్నారు. ప్రజలు పొదుపు, డిజిటల్ లావాదేవీలు చేసేటప్పుడు తీసు కోవా ల్సిన జాగ్రత్తలు సూచించారు. ఓటీపీ, సీవీవీ నెంబర్లు, బ్యాంక్ ఖాతా వివరాలను ఇతరులతో పంచుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో రీజినల్ మేనేజర్ బీమ్సేన్‌రావు, జిల్లా క్రీడలు యువజనల శాఖ అధికారి నటరాజ్, డి ఆర్‌డీఏ డీపీఎం అరుణ, చీఫ్ మేనేజర్ ఎస్బిఐ రమేష్‌కుమార్, లీడ్ బ్యాంకు మేనేజర్ రాజేష్, వివిధ బ్యాంకుల మేనేజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

16న ధర్నాను విజయవంతం చేయండి

నవతెలంగాణ- అచ్చంపేట రూరల్

రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ కొరత, విద్యుత్ చార్జీల అదనపు భారాన్ని నిరసిస్తూ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 16న ఉదయం 11 గంటలకు విద్యుత్‌కార్యాలయం ఎదుట కాంగ్రెస్ అధ్యక్షతన నిర్వహించు ధర్నా, నిరసను విజయవంతం చేయాలని నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులకు, రైతులకు మాజీ ఎమ్మెల్యే, డీసీసీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు 24 గంటలు విద్యుత్ సరఫరా ఇస్తున్నామని కేటీఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారని, కానీ క్షేత్రస్థాయిలో ఏడు గంటలకు మించి విద్యుత్ సరఫరా జరగడం లేదని తెలిపారు. ఇలా అరకొరగా ఇస్తున్న విద్యుత్ సరఫరాతో రైతులు వరి నాట్లు వేయుటకు, బోరుబావుల వద్దా నానా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రైతులపై అదనపు భారాన్ని మోపుతూ విద్యుత్ చార్జీలను పెంచారని, రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న నేపథ్యంలో నిరసనగా నిర్వహించబోయే ధర్నా నిరసనకు రైతులు, నియోజకవర్గంలోని అన్ని మండలాల కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు, నా యకులు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమములో కళాశాల అకడమిక్ కో-ఆర్డినేటర్ ఏ.చంద్రయ్య, సీనియర్ అధ్యాపకుడు గో పాల్, శంకర్, మల్లయ్య, రమేష్, ఆంజనేయులు, రేవతి, వినోద్, జూనియర్ అసిస్టెంట్ రామకృష్ణ, శివకుమార్, రాఘవేంద్ర రెడ్డి, గణేష్, కృష్ణ పాల్గొన్నారు.

మండలి డిప్యూటీ చైర్మన్ బండప్రకాష్‌కు సన్మానం



నవ తెలంగాణ- వెల్దండ

తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్‌గా ఎన్నికైన బండ ప్రకాష్‌ను మంగళవారం మండల ముదిరాజ్ సంఘం నాయకులు శాలువా పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ముదిరాజ్ కులస్తుల సమస్యలను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం సీనియర్ నాయకులు నుకం వెంకటయ్య, శేఖర్, వెంకటేష్, మండలి కృష్ణ, మల్లయ్య, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు మల్లేష్, శేఖర్, శ్రీశైలం, శ్రీను, శ్రీశైలం, దేవేందర్, బాలరాజు, లాలయ్య, బాలకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి జూపల్లి

నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని మారేడుమాన్ దిన్నేలో మంగళవారం జరిగిన వివాహ వేడుకలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ పాల్గొని వధూవరులను అసంతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వెన్నచర్ల ఎంపీటీసీ రవికుమార్, వెంకటస్వామి, శ్రీకృష్ణమాచారి, చిన్న బాలరాజ్, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



రూ.1 లక్ష ఆర్థిక సాయం అందజేత..

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామానికి చెందిన పాత్లవత్ రాజు పోలీసుల వేధింపులతో 2017 సంవత్సరంలో ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు. మృతిచెందిన రాజు కుటుంబానికి బీఆర్ఎస్ రాష్ట నాయకులు గోలి శ్రీనివాస్ రెడ్డి సమకూర్చిన రూ. 1 లక్ష చెక్కును నారాయణపూర్ సర్పంచ్ అజినాయక్ తండా వాసులతో కలిసి మృతుని కుటుంబ సభ్యులు కు మృతుని కుటుంబ సభ్యులును పరామర్శించి చెక్కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు నేనావత్ తారాసింగ్ నాయక్, శ్రీనునాయక్, వార్డు సభ్యులు భుజంగం, నాయకులు సురేష్, రమేష్ , మధు పాల్గొన్నారు.



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సహకరించండి

• కలెక్టర్ పి ఉదయ్ కుమార్



నవ తెలంగాణ- కందనూలు

మహబూబ్ నగర్- రంగారెడ్డి- హైదరాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ జారీ అయిందని, ఈ నెల 16న నోటిఫికేషన్ విడుదల వుతుందని, ఎమ్మెల్సీ ఎన్నికలకు సైతం మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎన్నికల ప్రవర్తనా నియ మావళి) వర్తిస్తుందని, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సహకరించాలని జిల్లాలోని అన్ని రాజకీయ పక్షాలకు కలెక్టర్ పి ఉదయ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. మంగళవారం కలెక్టరేట్‌లోని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలపై అవగాహనా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు నిర్వహించనున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికలలో 3 సంవత్సరాలపాటు ఉన్నత పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మాత్రమే ఎమ్మెల్సీ ఓటర్లు అర్హులని ఆయన సూచించారు. అర్హులైన వారు ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోవడం జరిగిందని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీలు, మోడల్ స్కూల్లలో, రెసిడె న్షియల్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, వ్యవసాయ విశ్వవిద్యాలయ కళాశాలలు, ఇంజనీరింగ్ కళాశా లలు, మెడికల్ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలల్లో పనిచేస్తున్న లెక్చరర్లు ఓటున మోదు చేసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు. 1853 మంది ఉపా ధ్యాయ ఓటర్లు జిల్లాలో ఉన్నట్లు తెలిపారు. మండలాల వారీగా 14 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో అత్యధికంగా నాగర్‌కర్నూల్ పోలింగ్ కేంద్రంలో 420 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈ నెల 16న నోటిఫికేషన్ విడుదలవుతుందని, ఈ నెల 23వ తేదీ వరకు నామినేషన్ల ప్రక్రియ ఉంటుందని తెలిపారు. ఈ నెల 24న స్క్రూట్నీ, 27న నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ అని తెలిపారు. వచ్చే నెల మార్చి 13న ఉపాధ్యాయ ఎన్నికలు నిర్వహిస్తారని, ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరు గుతు ందని తెలిపారు. మార్చి 16న ఓట్ల లెక్కింపు జరుగుతుందన్నారు. మార్చి 21న ఎమ్మెల్సీ ఎన్నికల షెడ్యూల్ ముగుస్తుందని కలెక్టర్ తెలిపారు. ఎమ్మెల్యే ఎన్నికల మాదిరిగానే ఎంఎల్‌సీ ఎన్ని కలకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి వర్తిస్తుందని తెలిపారు. ఎన్నికల ప్రచా రానికి సంబంధించి మతపరమైన ప్రార్థన స్థలాల వద్ద నిషేధమని తెలిపారు. ఎన్నికల ప్రచారానికి నిర్వహించే సభలకు సంబంధించి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నుంచి అనుమతి పొందాల్సి ఉంటుందని తెలిపారు. అంతకుముందు అదనపు కలెక్టర్ మోతిలాల్ మాట్లాడుతూ.. జిల్లాలో 14 పోలింగ్ కేంద్రాల్లో నిర్వహించే ఎన్నికలకు సంబంధించిన పూర్తి వివరాలను వెల్లడించారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ ఎస్ మోతిలాల్, ఆర్డీవో నాగలక్ష్మి, ఏవో శ్రీనివాసులు, తాసిల్దార్ భాస్కర్, ఎన్నికల సెక్షన్ ఇన్చార్జ్ కర్ణాకర్, మంజుల, అహమద్ పాషా, మడుపు మోహన్, రాజిరెడ్డి, పృధ్వి, తిరుపతి రెడ్డి, కిష్టయ్య, ప్రదీప్, బాలకృష్ణ, సుధాకర్ రెడ్డి, లక్ష్మయ్య హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలి

• అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి పార్వతమ్మ



నవతెలంగాణ -అచ్చంపేట

అంగన్వాడీ టీచర్లకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, అంగన్‌వాడీలపై పనిభారాన్ని తగ్గించాలని అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి పార్వతమ్మ డిమాండ్ చేశారు. అంగన్వాడీవర్కర్స్, హెల్పర్స్ యూనియన్ అనుబంధం అధ్వర్యంలో అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలంటూ చలో హైద్రాబాద్ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడారు.. తెలంగాణ రాష్ట్రంలో అంగన్వాడీకార్యకర్తలు ప్రభుత్వానికి వెట్టిచాకిరి చేస్తున్నారని, కనీస వేతనాలు చట్టం ప్రకారంగా అంగన్వాడీ ఉద్యోగులకు నెలకు రూ. 26వేలు జీతాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్‌కు రూ.5లక్షలు, ఆయాలకు రూ. 3 లక్షలు ఇవ్వాలని అన్నారు. ప్రమాదబీమా సౌకర్యాన్ని కల్పించాలని, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కా ర్యక్రమంలో అంగన్వాడీ ఉద్యోగులు కలమ్మ, విమలమ్మ మంజుల, జ్యోతి, అనిత, లక్ష్మి జ్యోతి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కందనూలు: అంగన్వాడీలకు పెన్షన్స్ సౌకర్యం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కనీస వేతనం రూ. 26వేలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మంగళవారం జిల్లావ్యాప్తంగా అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలంటూ చలో హైద్రాబాద్ తరలివెళ్లారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. 2018 లో కేంద్రం పెంచిన 1500 రూపాయల వేతనాన్ని ఇప్పటి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించడం లేదని, టీచర్లతో సమానంగా అంగన్వాడీ టీచర్లకు కనిస వేతనం పింఛన్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఈ రంగానికి బడ్జెట్ నిధులు పెంచి పరిరక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం మార్చి 1,2,3 తేదీలలో రాష్ట్రవ్యాప్తంగా మూడురోజుల నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంజనమ్మ యాదమ్మ, లక్ష్మి, సువర్చల, అనురాధ, అలివేల, కృష్ణవేణి, భాగ్యమ్మ, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు

• మాజీ మంత్రి నాగం జనార్దన్ రెడ్డి



నవతెలంగాణ- తెలకపల్లి

కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేదలకు వివిధ రకాల సంక్షేమ ఫలాలు అందాయని మాజీ మంత్రి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగం జనార్దన్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అనంతసాగర్‌లో "హాత్ సే హాత్ అభియాన్" కార్యక్రమంలో పాల్గొన్నవారు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు అరచేతిలో వైకుంఠాన్ని చూపిస్తూ పేదలను తనగారడి మాటలతో మోసం చేస్తున్నారని విమర్శించా రు. కుటుంబ పాలనతో ప్రజలను మరొకసారిమోసం చేయడానికి ప్రయ త్నిస్తున్నారని విమర్శించారు. కానీ ప్రజలు గమనిస్తున్నారని రాబోయే ఎన్నిక లలో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు తా దూరు జెడ్పీటీసీ రోహిణి, తెలకపల్లి జెడ్పీటీసీ సమిత్ర, ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ నారాయణగౌడ్, కాంగ్రెస్ జిల్లా నాయకులు అర్థం రవి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఏం బాలగౌడ్, మండల అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మండల నూతన ప్రెస్ క్లబ్ కమిటీకి సన్మానం



వెల్దండలో..

నవతెలంగాణ-వెల్దండ

మండల కేంద్రంలో మంగళ వారం నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు నాగరాజు గౌడ్ , కార్యవర్గాన్ని ఆల్ ఇండియా రాష్ట్ర ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర మహిళా కమిటీ అధ్యక్షురాలు వడ్త్యావత్ సుశీలరాజ్ నాయక్, గిరిజన ఉపాధ్యాయ సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు వడ్త్యావత్ రాజేష్ నాయక్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజ అభివృద్ధిలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలు వెలికితీయడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు.ప్రెస్ క్లబ్ సభ్యులకు స్వీట్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లంతోట బావి తాండ సర్పంచ్ కుమార్ నాయక్, సుధీర్ నాయక్ జర్నలిస్టులు పూరి రమేష్, రాజయ్య నుకం శ్రీనువాసులు రామకృష్ణ, రవీందర్ యాదవ్,బొమ్మి శెట్టి శ్రీనివాసులు, గంగాధరి మల్లేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

శివ స్వాములకు అన్నదానం

పెదద్దకొత్తపల్లి: మండల కేంద్రంలోని మార్కండేయ గుడిలో శివస్వాములు మాలా ధరణ చేసుకొని మంగళవారం ఇరుముడితో శ్రీశైల భ్రమరాంబ మల్లికార్జున దర్శనం కోసం శివ స్వాములు ఇరుముడి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఇరుముడి కార్యక్రమానికి స్థానిక ఎంపీటీసీ రేణుకనాగరాజు దంపతులు శివ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు, గురు స్వాములు శివ స్వాముల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని దేవుని తిరుమలాపూర్‌లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ సత్యం మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కంటి చూపు తక్కువ ఉన్న వారికి, బీద స్థితిలో ఉన్నవారికి ఉచిత కంటి వెలుగు ఎంతగానో ఉపయోగపడుతుందని అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతాపరెడ్డి, ఉపసర్పంచ్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



తండాలపై ఎక్సైజ్ అధికారుల ఆకస్మిక దాడులు



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వేడుకరావుపల్లితాండ, యాపట్లతండాలలో మహబూబ్‌నగర్ ఎక్సైజ్ అధికారులు, కొల్లాపూర్ ఎక్సైజ్ సిబ్బంది కలిసి మంగళవారం తాండలపై ఆకస్మిక దాడులు చేసినట్లు ఎక్సైజ్ సీఐ ఏడుకొండలు తెలిపారు. ఈ దాడులలో 15లీటర్ల నాటు సారాను స్వాధీనపరచుకొని, 650 లీటర్ల బెల్లం పాకాన్ని ధ్వంసంచేసి ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసినట్ల ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాటు సారాకు సంబంధించిన వస్తువులను అమ్మకూడదని, అదేవిధంగా నాటుసారాను తయారు చేయకూడదని, ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించి ప్రవర్తిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ దాడులలో చిన్నయ్య, దస్తగిరి, పద్మమ్మ, వెంకటేశ్వరమ్మ,తదితర ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

అమర జవానులకు ఘన నివాళులు



తెలకపల్లి : పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన వీర జవాన్లకు మంగళవారం ఎంపీపీ కొమ్ము మధు ఆధ్వర్యంలో మండలంలోని ఎంపీడీవో సమావేశ పహా లులో అమరవీరుల చిత్రపటాలకు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ తబితరాణి, ఎంపీడీవో చెన్నమ్మ ఉపతాసిల్దార్, ఎంపీటీసీ ఆర్. రమేష్, ప్రజా ప్రతినిధులు, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

తాదూర్ : మండల పరిధిలోని అల్లాపూర్ యూపీఎస్ పాఠశాలలో పుల్వామా వీరమరణం పొందినటువంటి గుర్తు చేసుకుంటూ విద్యార్థులు ఉపాధ్యాయులు మౌనం పాటించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు చిన్నప్పటి నుంచే క్రమ శిక్షణతోపాటు చక్కని విద్యను అభ్యసించి మహావీరులను ఆదర్శంగా తీసుకొని ముందుకుసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

మహిళా సాధికారతపై అవగాహన



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

అచ్చంపేటలోని సరోజిని పూలే బీసీ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినులకు జాతీయ మహిళా దినోత్సవాల్లో భాగంగా మహిళా సాధికారతపై క్లాస్మేట్ క్లబ్ అధ్యక్షురాలు సంధ్యారాణి ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించి, గెలుపొందిన విద్యార్థినులకు బహుమతి ప్రధానం చేసి విద్యార్థులను ప్రోత్సహించారు. అంతకుముందు మహిళా సాధికారతపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ సొంతంగా నిర్ణయాలు తీసుకునే శక్తిని కలిగి ఉండాలని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన క్లాస్మేట్ క్లబ్ కార్యవర్గాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బలుస అరుణలను శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమములో క్లాస్మేట్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సుజాత, ఉపాధ్యాయురాలు డాక్టర్‌పోల సాయిజ్యోతి, గోపాల్, సూరిశెట్టి గణేష్‌గుప్తా, కో-శాధికారి సాయి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు యామిని, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

తడి పాడి విధానంపై రైతులకు అవగాహన



నవతెలంగాణ - తిమ్మాజీపేట

మండలంలోని ఆవంచలో ఉన్న రైతు వేదికలో మంగళవారం ఆవం, ఆర్సీతాండ, బుద్ధసముద్రం గ్రామాల రైతులకు సో అండ్ రీప్ సంస్థ వారు వరిలో తడి పొడి విధానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సో అండ్ రీప్ సంస్థ విశ్లేషకురాలు రాజేశ్వరి మాట్లాడుతూ వరిలో సుస్థిరాభివృద్ధి పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులకు కావలసిన సమాచారాన్ని తమ సంస్థ మండల ఎగ్జిక్యూటివ్ రమేష్ ద్వారా తెలియజేస్తామన్నారు. అలాగే వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం మాట్లాడుతూ వరిలో గుండ్రంగా ఉన్న ఒక అడుగు ప్లాస్టిక్ పైపుకు రంధ్రాలు చేసి సగం వరకు వరి పొలంలో దిగేలాగా ఎకరానికి ఒకటి అమర్చుకోవాలని లోపల ఉన్న మట్టిని బయటకు తీసేసి ఆ పైపులు చేరిన నిటిని రోజు గమనిస్తూ ఎక్కువగా నీరు వచ్చినట్లయితే తీసివేయాలని తక్కువగా నీరు ఉంటే పంటకి నీరు అందించాలన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ వశిష్ట కుమార్ ఎంపీటీసీ బాలయ్య రైతుబంధు కోఆర్డినేటర్ సురేందర్ రెడ్డి పిఏసిఎస్ డైరెక్టర్ నరేందర్ రెడ్డి రవేప్ విద్యార్థులు హారిక శిరీష సంధ్య భవ్య పవిత్ర మెహరాజ్ రైతులు రాములు కేశవులు సుధాకర్ ప్రసాద్ శివలింగం దినేష్ రెడ్డి కృష్ణారెడ్డి తిరుపతయ్య తదితరులు ఉన్నారు.

పారదర్శకంగా దరఖాస్తులను పరిశీలించాలి

• యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాస్



నవతెలంగాణ - తిమ్మాజీపేట

2023 ఉపాధ్యాయ బదిలీలు ప్రమోషన్ దరఖాస్తులను అక్రమాలకు అవకాశం లేకుండా పారదర్శకంగా పరిశీలన చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎం శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఉపాధ్యాయ సంఘాల యూనియన్ నాయకులు మండల విద్యాధికారి శ్రీనివాసులుకు ఉపాధ్యాయ బదిలీలపై వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న ఉపాధ్యాయ, బదిలీలు ప్రమోషన్‌కోసం వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని ప్రిఫరెన్షియల్ క్యాటగిరిలో దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తులను జీవో నెంబర్ 5,9 నిబంధనలకు అనుగుణంగా సక్రమంగా పరిశీలన తర్వాతేనే జిల్లాకు ఫార్వర్డ్ చేయాలని, అక్రమాలకు అవకాశం లేకుండా పారదర్శకంగా దరఖాస్తుల పరిశీలన చేయాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు ఎండీ నసీర్, ఎండీ సమీర్, పీఆర్టీయూ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్, టీపీయూఎస్ మండల అధ్యక్షుడు ఏ వేణుగోపాల్, సురేష్, నాయకులు జహీర్ తదితరులు ఉన్నారు.

ఈదమ్మ తల్లిని దర్శించుకున్న టీపీసీసీ సభ్యులు

పెద్దకొత్తపల్లి : మండలం పరిధిలోని ముష్టిపల్లిలో ప్రతి సంవత్సరం జరిగే ఈదమ్మ తల్లి బోనాల పండుగలో టీపీటీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వరరావు మంగళవారం పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈదమ్మ తల్లిని దర్శించుకోవడం తనకు సంతోషంగా ఉందని, ఈదమ్మ తల్లి దీవెనలు కొల్లాపూర్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఆయనతోపాటు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ నాగమ్మ కురుమయ్య, ఎంపీటీసీ కాజా, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాలపేరు, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

నేటినుంచి ప్రాక్టికల్ పరీక్షలు



నవతెలంగాణ- ధరూర్

ఈ నెల 15నుంచి మార్చి 2వరకు ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల గద్వాలలో ఇంటర్మీడియట్ ద్వితీయసంవత్సరం ప్రాక్టికల్ పరీక్షలకు పరీక్ష కేంద్రాలు 24 ఉండగా 8 డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు 24 చీఫ్ సూపర్డెంట్స్‌కు,102 ప్రాక్టికల్ ఇంటర్నల్ ఎగ్జామినేషన్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో శ్రీ రమేష్, లింగం, మల్దకల్ కళాశాల ప్రధానోచార్యులు బండ్లదేవేందర్‌రెడ్డి, అలంపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకుడు పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి మాట్లాడుతూ.. ప్రాక్టికల్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని, పరీక్షల్లో విద్యార్థులకు అన్ని మౌళిక వసతులు కల్పించాలని కళాశాల ప్రధానాచార్యులకు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్స్ చీఫ్ సూపర్డెంట్స్‌ని ఆదేశించారు. ప్రాక్టికల్ పరీక్షలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పరీక్షల నిర్వహణ గురించి చర్చించారు. అనంతరం గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కెమిస్ట్రీ ల్యాబ్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గద్వాల ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానాచార్యులు శ్రీ వీరన్నసార్ గద్వాల, ధరూర్ కళాశాల ప్రదానాచార్యులు శ్రీకృష్ణసార్, అయిజ కళాశాల ప్రధాన చార్యులు శ్రీరాములు, మానవపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధాన చార్యులు శ్రీమతి పద్మావతి, అధ్యాపకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అబ్రహాంకు సన్మానం

నవతెలంగాణ -ఉండవల్లి

వాల్మీకులకు న్యాయం జరగాలని అసెంబ్లీలో మాట్లాడిన స్థానిక ఎమ్మెల్యే అబ్రహంకు వాల్మీకులు పూలమాల శాలువాతో సన్మానించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంప్‌కు రావడంతో ఆయనకు స్వాగతం పలుకుతూ పెద్దఎత్తున పూలమాల శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ.. వాల్మీకులను ఎస్టీ వర్గాలుగా గుర్తించాలని ప్రభుత్వం ఆమోదం తెలిపే కేంద్రాన్ని పంపడంతో న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో వాల్మీకులు మద్దిలేటి, మాజీ జెడ్పీటీసీ శ్రీనివాసులు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిబంధనలను అమలు పర్చాలి



నవతెలంగాణ -ఉండవల్లి

ఎమ్మెల్సీ ఎలక్షన్ ఉన్నందున జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు మేరకు ప్రతి గ్రామంలోనూ ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని మండల ప్రత్యేక అధికారి నాగేంద్రం అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామాల్లోనూ ఎన్నికల నిబంధనలు అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రభుత్వ నిబంధన ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. మండలంలో జరుగుతున్న పనులను వివిధ నివేదికలపై చర్చించారు. ఉపాధి హామీపథకం కింద మంజూరైనా సీసీ రోడ్లను వెంటనే పూర్తిచేయాలని అధికారులకు ఆదేశించారు. 8, 9 తరగతుల విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జిల్లా డీఆర్డీవో మండల ప్రత్యేక అధికారి నాగేంద్రం అన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని చెన్నుపాడు జెడ్పీహై స్కూల్లో విద్యార్థులతో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరించారు. గ్రామ స్థాయిలో ఎమైనా సమస్యలు ఉంటే మండలస్థాయి అధికారులకు తెలియజేయాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీరాజ్ అధికారి అంజిరెడ్డి, సీఆర్‌పిఈ నరేంద్ర, సూపరింటెండెంట్ రామకృష్ణ, ఎంపీడీవో రమణరావు, అంగన్వాడీటీచర్లు, ఆశవర్కర్లు, జిల్లా కో-ఆర్డినేటర్ శ్రీమతి, లక్ష్మీదేవి, ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుట్టిన ప్రతి చిన్నారులకు ఆధార్ కార్డు నమోదు చేయాలి

నవతెలంగాణ- గట్టు

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెడికల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు.. ప్రభుత్వ ఆసుపత్రిలో జన్మించిన ప్రతి పిల్లలకు ఆధార్ కార్డు నమోదు చేయాలని మెడికల్ ఆఫీసర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మక్బుద్, హెల్త్ అసిస్టెంట్ వెంకటాద్రినాయుడు, డాటా ఎంట్రీ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అమర జవాన్లకు నివాళి



నవతెలంగాణ -మరికల్

మండల కేంద్రంలో యువక మండలి విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో అమర జవాన్ల త్యాగాలను స్మరించుకుంటూ కొవ్వొత్తులతో ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్, యువకమండలి అధ్యక్షుడు పి రవికుమార్ మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్లో 43 మంది జవాన్లు దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్, యువకమండలి సభ్యులు అనిల్ రెడ్డి, కుసూరు రవికుమార్, చెన్నయ్య, రాజేష్, జె మల్లయ్య, సురేష్, ట్రైసన్ రఘు, బజరంగ్ దళ్, విశ్వహిందూపరిషత్, యువక మండలి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఆర్థిక వ్యవహారాలపై 2కె రన్ ర్యాలీ

నవతెలంగాణ -ధరూర్

అర్థిక అక్షరాస్యత వారోత్సవాలలో బాగంగా ఆర్బీఐ ఆధ్వర్యంలో ఆర్థిక వ్యవహారాలపై 2కె రన్ ర్యాలీ నిర్వహించడం జరిగిందని లీడ్ బ్యాంక్ మేనేజర్ అయ్యప్ప రెడ్డి అన్నారు. మంగళ వారం ఆర్‌బీఐ ఆదేశాల ప్రకారం జిల్లా వై ఎస్ ఆర్ చౌక్ పాత బస్టాండ్ నుంచి కృష్ణవేణి చౌక్ వరకు జిల్లా అధికారులు విద్యార్థులతో 2కె రన్ ర్యాలీ నిర్వహించారు. బ్యాంకు వ్యవహారాలపై వారం రోజుల పాటు లిటరసీ క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రజల అవగాహనకోసం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ లిటరసీ వీక్ అనే అంశంపై అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో 2కె రన్ ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ బగీరథ శ్రీధర్ రెడ్డి, ఈడీఎస్సీ కార్పొరేషన్ రమేష్‌బాబు, వ్యవసాయ అధికారి గోవింద్ నాయక్, బ్యాంకు అధికారులు, ఇతరులు పాల్గొన్నారు



అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

నవ తెలంగాణ- నారాయణపేట టౌన్

విద్యార్థులు ఆర్థిక, అక్షరాస్యతపై అవగాహన కలిగిఉండాలని ఆర్బీఐ డీడీఎం సాయి చరణ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. విద్యార్థులు బ్యాంక్‌లో ఖాతాలు తెరిచి వాటిలో డబ్బులు దాచుకోవాలన్నారు. దాచిన డబ్బులకు బ్యాంకు వారు వడ్డీ చెల్లిస్తారన్నారు. తక్కువ వడ్డీతో బ్యాంకులో రుణాలు పొందవచ్చునని తెలిపారు. ఉన్నత చదువులకు ఉపయోగపడతావని సూచించారు. అనంతరం పాఠశాలకు డిస్పెన్సర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐడీఎం విజయ్‌కుమార్, జీసీడీవో పద్మనాళిని, జిల్లా సోషల్ వెల్ఫేర్ అధికారి కృష్ణమాచారి, ప్రిన్సిపాల్ దేవసేన సిబ్బంది పాల్గొన్నారు.



భూ సేకరణ కేసులు త్వరగా పరిష్కరించాలి

- కలెక్టర్ కోయశ్రీ హర్ష



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని భూసేకరణకు సంబంధించిన కోర్టు కేసులు ఇతర సమస్యలు త్వరగా పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయశ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్‌తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భూసేక రణకు సంబంధించిన పెండింగ్‌కేసులు త్వరగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారి ఇరిగేషన్‌కు సంబంధించిన భూ సేకరణకు సంబంధించి కోర్టులో పెండింగ్ ఉన్నందున త్వరగా భూసేకరణ చేయలేక పోతున్నామని తెలిపారు. కోర్టు కేసులో త్వరగా పరిష్కారమయ్యే విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రిటైర్డ్ తాసిల్దార్ మల్లికార్జున ఆర్డీవో ఆదేశించారు. ఈ సమావేశంలో ఆర్డీవో రామచంద్రనాయక్, రిటైర్డ్ తాసిల్దార్ మల్లికార్జున్, డిప్యూటీ తాసిల్దార్ రవీందర్‌రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి



నవతెలంగాణ- కృష్ణ

గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలను వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట పంచాయతీ కార్మికుల నిరసన పాల్గొని మాట్లాడారు.. కార్మికులకు రెండు నుంచి నాలుగు నెలల వేతనాలు ప్రభుత్వం విడుదల చేయక పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పెరుగుతున్న నిత్యవసర ధరలకు అను గుణంగా ఇప్పుడు ఇస్తున్న వేతనాలు సరిపోవని అప్పులు తెచ్చుకొని కుటుంబ పోషణచేసే దుస్థితి ఏర్పడిందన్నారు. ప్రభుత్వం ప్రకటించిన 11వ పీఆర్సీ ప్రకారం వెంటనే వేత నాలు పెంచాలని, కార్మికులకు ఐడెంటి కార్డుతోపాటు వారం తప్పు సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తదనంతరం కార్మికులతో కలిసి ఎంపీడీవో శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు జిందాప్ప, ఉపాధ్యక్షుడు హుస్సేనప్పా, కార్యదర్శి నరేష్, సహాయ కార్యదర్శి రాము, సురేంద్ర, కో-శాధికారి బసవ రాజప్పగౌడ్, శ్రీనివాసులు, అన్నప్ప, దేవేంద్రప్ప, వెంకటప్ప, మల్లికార్జున్, సబమ్మ, హుస్సేనమ్మ మహాదేవి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

శాంతిభద్రతల, పరిరక్షణే ధ్యేయం : డీఐజీ ఎల్ఎస్ చౌహాన్



నవతెలంగాణ -నారాయణపేట టౌన్

జోగులాంబ జోన్ డీఐజీ ఎల్ ఎస్ చౌహాన్ జిల్లా కేంద్రంలో మంగళవారం పర్యటించారు. ముందుగా పేట ఎస్పీ కార్యాలయానికి చేరుకున్న డీఐజీకి పేట ఎస్పీ ఎన్ వెంకటేశ్వర్లు పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలోని పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సామాన్యులు పోలీస్‌స్టేషన్‌కు వెళితే న్యాయం జరుగుతుందని నమ్మకం కలగాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ దేయంగా విధులు నిర్వహించాలని అన్నారు. నేరం చేసిన వారికి న్యాయస్థానంలో కఠినంగా శిక్ష పడినప్పుడే నేరాలు తగుముఖం పడతాయని తెలిపారు.

జిల్లాలోని స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో పాల్గొన్న అధికారులతో ఒక్కొక్కరి పనితీరు వివరాలను విధివిధానాల గురించి చర్చించారు. దొంగతనాలు నేరాలు జరగ కుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయా లని పోలీసు అధికారులకు ఆదేశించారు. పగలు, రాత్రి వేళలో గట్టి పెట్రోలింగ్ బీట్లు నిర్వహించాలన్నారు. బ్లూ కోర్ట్, మెట్రో మొబైల్ పోలీస్ సిబ్బంది అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్ 100ఫిర్యాదుపై వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారిని తక్షణమే ఆదుకోవాలన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు వేగవంతం చేయాలని తద్వారా నేర నియంత్రణ చేయవచ్చునని తెలిపారు. సరైన ఆధారాలతో నేరస్తులకు శిక్షలు పడేలా సరైన సమయంలో చేయాలన్నారు. పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించాలని తెలి పారు. రాబోయే ఎలక్షన్స్ దృష్టిలో ఉంచుకొని ముందస్తు భద్రత పరమైన ఏర్పాట్ల ను గ్రౌండ్ లెవెల్‌లో ప్రణాళిక రూపొందించుకోవాలని డీఐజీ సూచించారు. ఈ ఈ కార్యక్రమంలో డీఎస్పీలు కే. సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సీఐలు రవిబా బు,సీతయ్య, శ్రీకాంత్‌రెడ్డి, జనార్ధన్, రామ్‌లాల్ ఎస్సైలు సురేష్, రాములు, సతీష్, నరేందర్, పర్వతాలు,అశోక్, విక్రమ్, శ్రీనివాసులు, శ్రీనివాసరావు, రమేష్, సునీత, శివశంకర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ కంపెనినీ ఎత్తివేసే వరకూ పోరాడుదాం



నవతెలంగాణ -మరికల్

మండల పరిధిలోని చిత్తనూరులో జూరాల ఆర్గానిక్ ఫార్మా ఇండస్ట్రీస్ ఇథనాల్ కంపెనినీ ఎత్తివేయాలని వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న పాదయాత్ర నాల్గోరోజు పాదయాత్ర మండలం నుంచి పసుపులలో ఎంపీటీసీ జయమ్మ సంఘీభావం తెలిపారు. ఎలిగండ్ల, ఏమినోని పల్లి, గున్ముకుల, కొత్తపల్లి, కంసాన్పల్లి గ్రామాల వీధుల గుండా మంగళవారం పాదయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించి ఇంటింటికీ కరపత్రాలు అందజేస్తూ కంపెనీతో నష్టాలు వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ వెంకట్ రాములు, సుదర్శన్, కే ఎస్‌పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణయ్య, చిత్తనూర్ యువకుమండలి సభ్యులు మురళి మాట్లాడుతూ.. వన్యప్రాణులకు పంటలు, పర్యావరణానికి హాని కలిగించే, ఇథనాల్ కంపెనీ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కంపెనీ ఏర్పాటుతో భవిష్యత్తులో ఈ ప్రాంతం కాలుష్యం మరికల్, నర్వ, చిన్నచింతకుంట, ఆత్మకూర్, ధన్వాడ, మండలాల ప్రాంతాలలో కాలుష్యం భారినపడే అవకాశం ఉందని ప్రజలకు వివరించారు. స్థానిక గ్రామాల నుంచి అభిప్రాయాలను సేకరించకుండా, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుమతులు ఇవ్వడం శోచనీయమన్నారు. ఇథనాల్ కంపెనీ రద్దు చేసేవరకు పోరాడుదాం, భావితరాల భవిష్యత్‌ను కాపాడుదామని నినాదాలు చేస్తూ ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మరికల్ భూసంరక్షణ కమిటీ అధ్యక్షులు రాజ మల్లేష్, బి మల్లయ్య, మురళి, మణి వర్ధన్‌రెడ్డి, రామచంద్రయ్య, బండారి మల్లేష్, పసుపుల గ్రామ, ఎలిగిండ్ల గ్రామ పెద్దలు, నాయకులు కోమటి ప్రకాష్, చిన్న భీమ్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వార్డ్ మెంబర్ బి రాములు, తిరుపతయ్య మధు, ఆంజనేయులు, చిన్న మల్లేష్, చిత్తనూర్ వ్యతిరేక పోరాట కమిటీ సభ్యులు, మహిళలు వెంకటేశ్వరమ్మ, సత్యమ్మ, ఖాజాబీ, గోవిందమ్మ, హనుమమ్మ, బురంబి, మహిళా సంఘాలు రైతు సంఘాలు నాయకులు అధిక సంఖ్యలో పాదయాత్రలో పాల్గొన్నారు.

వీఆర్‌ఏల హామిని నెరవేర్చాలి

నవతెలంగాణ -కందనూలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వీఆర్‌ఏలకు ఇచ్చిన హామిని నేరవెర్చాలని వీఆర్‌ఏ జేఏసీ చైర్మన్ ఆర్ విజయ్ కోరుతూ.. జిల్లా కేంద్రంలోని కలెక్టర్ ఉదయ్ కుమార్‌కి వినతి పత్రం అందజేశా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మునుగోడు ఎన్నికలకు ముందు వీఆర్‌ఏలకు మునుగోడు ఎన్నికలు అయిపోయిన తర్వాత మీ సమస్య పరిష్కరిస్తామని చెప్పిన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకోకుండా మాట తప్పిందని ఆయన విమర్శించారు. వీఆర్‌ఏలకు పే స్కేల్ వారసులకు ఉద్యోగాలు అర్హత కలిగిన వీఆర్‌ఏలకు ప్రమోషన్లు ఇస్తామని చెప్పిన సీఎం కేసీఆర్ అసెంబ్లీ సాక్షిగా ఇచ్చిన మాటను కట్టుబడి ఉండాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించిన పే స్కేల్ వారసులకు ఉద్యోగాలు అర్హత కలిగిన వీఆర్‌ఏ ప్రమోషన్ల పైన ఇచ్చిన మాట నిలుపుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ అశోక్ వీఆర్‌ఏ జేఏసీ కో- కన్వీనర్లు కాజా భాను శోభారాణి విష్ణు మహేష్ వెంకటయ్య కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

తెనుగుజాతి బలమైన సామాజిక వర్గంగా ఎదగాలి

- డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్



నవ తెలంగాణ- బిజినేపల్లి

తెనుగోళ్ల జాతి అంతా బలమైన సామాజిక వర్గంగా ఎదగాలని తెనుగోళ్ల జిల్లా భవన సాధన కమిటీ కన్వీనర్ డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్ పిలుపునిచ్చారు. తెనుగు కులంలో పుట్టిన ప్రతి బిడ్డ తెనుగు జాతికి మేలు కోసం పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. మంగళవారం మండలంలో మండల మత్స్య సహకా ర సంఘాల మండల అధ్యక్షుడు అల్లోజి ఆధ్వర్యంలో నిర్వహించిన తెనుగోళ్ల జిల్లా భవన సాధన కమిటీ సమావేశంలో డాక్టర్ పెబ్బేటి మల్లికార్జున్, అడ్వకేట్ గొర్ల శ్రీనివాస్, సందు యాదగిరి, మత్స్య సహకార సంఘం నాగర్ కర్నూల్ మండల అధ్యక్షుడు గూళ్ల హరికృష్ణ తదితరులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యా రు. ఈ సందర్భంగా వారంతా మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి తెనుగు బిడ్డ మత్స్య సహకార సంఘంలో సభ్యత్వం పొందాలని సూచించారు. జిల్లా కేంద్రంలో తెనుగోళ్ల భవన నిర్మాణానికి జిల్లాలోని ప్రతినిధుల అందరిని కలిసి విజ్ఞాపనలు అందిద్దామని అన్నారు.గ్రామాలలో చెరువులు కుంటలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని గుర్తుచేశారు. మత్స్యకారులకు వస్తున్న అనేక సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వెనుకబడిన మన కులాన్ని బీసీ డీ నుంచి బీసీఏ కు మార్చితే బతుకులు బాగు పడతాయన్నారు. త్వరలో జిల్లా భవన సాధన కమిటీ ఆధ్వర్యంలో జిల్లా లోని ప్ర జా ప్రతినిధులను అందరిని రాజకీయాలకు అతీతంగా కలవబో తున్నా మని తెలి పారు. ఈ కార్యక్రమంలో గొడుగు సహదేవుడు,యానమోని తిరు పత య్య కొల్లా పూర్ తాలూకా మత్స్య సహకార సంఘాల అధ్యక్షులు వాకిటి ఆంజనే యులు, తవిటి నిరంజన్, బెస్త నిరంజన్, ధర్మమోని పరమేశ్వర్, గుళక చెన్నకేశవులు, సైదులు, బచ్చలి కూర బంగారయ్య, ఎర్రమోని శివ, బిజినేపల్లి మండల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు సొప్పరి బాలస్వామి, బోలా కృష్ణయ్య మరియు సలహాదారులు ఈర్ల చంద్రమౌళి, యు.బొందయ్య తిరుపతయ్య, గూడ కాశన్న, మండల సంఘం సభ్యుడు ఇండ్ల మల్లికార్జున్, మస్కూరి శంకర్, అన్ని గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పి తిరుపతయ్య, జంగయ్య, బాలస్వామి, మహేష్, నాగరాజు, మధు, మార్కొండయ్య, తిమ్మాజిపేట మండల అధ్యక్షులు కావాలి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యను విస్మరిస్తున్న పాలకులు

- పీడీఎస్‌యూ



నవతెలంగాణ- ధరూరు

జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో మంగళవారం పీడీఎస్‌యూ జిల్లా జనరల్ కౌన్సిల్ సందర్భంగా ప్రతినిధుల సభనిర్వహించారు. ఈ సభకు పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్‌వీ శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ.. ప్రస్తుత సమాజంలో ఉన్నవారికి ఒక చదువులేని వారికి మరో చదువు అనే రీతిలో ప్రభుత్వ విధానాలు ఉండటం దురదృష్టక రమని పేర్కొన్నారు. కార్పొరేట్ విద్యకు వ్యతిరేకంగా ప్రభుత్వ విద్యావిధానం కోసం విద్యా ర్థులు ముందుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. అందరికీ సమాన విద్య అందించే విధానాలు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యావ్యవస్థను బలోపేతం చేయకుండా ఎస్సీ, ఎస్టీ, బీసీలు చదివే విద్యాసంస్థలను అర్థం పర్థం లేని కారణాలతో మూసివేశారని అన్నారు. దళిత గిరిజనులకు చదువులు అందకుండా చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ చదువులను రిలయన్స్ టాటా బిర్లా చేతికి పగ్గాలు అప్పగిస్తున్నారని వీటిని విద్యార్థులు తిప్పికొట్టాలని కోరారు. విద్యార్థులు ప్రభుత్వ విధానా లకు వ్యతిరేకంగా పోరాటం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు వంశీకుమార్, చాంద్ పాషా, జిల్లా ఉపాధ్యక్షుడు తిరుమలేశ్, సహాయ కార్యదర్శి మురళి, కో-శాధికారి రమేష్, సురేంద్రగౌడ్, రాజుకుమార్, మన్యం, మనోహర్, సురేంద్ర, వెంకటేష్, శివ, సాగర్, కోళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉత్సహంగా పొట్టేళ్ల పందెం



నవతెలంగాణ - అయిజ

పట్టణంలో తిక్క విరేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం అంతర్రాష్ట్ర పొట్టేళ్ల పందెం పోటీలు పోటాపోటీగా నిర్వహించారు. స్థానిక ఆలయ మైదానంలో పొట్టేళ్ల పందెం పోటీలను ఆలయ కమిటీ నిర్వహించింది. పలు ప్రాంతాల నుంచి 12పొట్టేళ్లు పందెంలో పాల్గొన్నాయి. ఈ పోటీలను తిలకించేందుకు ప్రజలు, రైతులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ పోటీల్లో పాల్గొనగా మొదటి బహుమతిని అలీభాయ్ (పుష్ప) హైదరాబాద్‌కు చెందిన పోటీలు కైవసం చేసుకొంది. రెండో బహుమతి, పరుశ రాముడు (బి) తాండ్రపాడు, కర్నూల్ జిల్లా పొట్టేలుకు, మూడో బహుమతి బాషా (కొంకల), జోగులాంబ గద్వాల జిల్లా నాలుగో బహుమతి, హనుమాన్ (బి) తాండ్రపాడు కర్నూల్ జిల్లా పొట్టేలు గెలుపొందగా అనంతరం బహుమతి దాతలు రాష్ట్ర ఓబీసీ కార్యదర్శి మాస్టర్ షేక్షావలి ఆచారి, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్, సురేష్, ప్రజా ప్రతినిధులు నాయకుల చేతుల మీదుగా పొట్టేళ్ల యజమానులకు ఆలయ కమిటీ నగదు బహుమతులను అందజేశారు.

బాలల హక్కులను పరిరక్షించాలి



నవ తెలంగాణ- కందనూలు

రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బి అపర్ణ జిల్లా కేంద్రంలోని ఏజెన్సీ ప్రాంతాల్లో పర్యటించారు. ముఖ్యంగా అంగన్వాడీ సెంటర్లను కేజీబీవీని, ట్రైబల్ గురుకుల పాఠశాలను సందర్శించారు. అక్కడ పిల్లలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలుగానే మౌలికవసతుల గురించి తెలు సుకున్నారు. అమ్రాబాద్, పదర, మండలాలలోని ఉంగరోలిన్‌పల్లి, రాయల గండి, మున్ననూర్ గ్రామాలను సందర్శించారు. అదేవిధంగా అందరూ అంగన్వాడీ సూపర్వైజర్లకు, బాలల సంక్షేమ సమితికి, జిల్లా బాలల పరిరక్షణ యూనిట్‌కు చైల్డ్‌లైన్, పోషణ అభియాన్ సఖిటీంలతో ముఖాముఖి సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. గిరిజన ప్రాంత విద్యార్థులకు, బాలలకు సంబంధించిన మౌలిక వసతులు, ఆరోగ్య న్యూట్రి షన్కు అందరికీ అందేవిధంగా జిల్లా సిబ్బంది చొరవతీసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారి వెంకట్ లక్ష్మి మాట్లాడుతూ.. జిల్లాలోని మహిళా శ్రీశిశు సంక్షేమ నుంచి అందరూ అంకితభావంతో పనిచేయాలని, బడి బయటగాని అనారోగ్యంగా గాని ఉండకుండా చూడాలన్నారు. ఈ కార్యక్ర మంలో సమితి చైర్‌పర్సన్ లక్ష్మణరావు, బాలల పరిరక్షణ నిరంజన్, అడ్మిన్ సునీత, ఐసీడీఎస్ సిబ్బంది, పోషణ అభియాన్ సిబ్బంది, మెడికల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

వినూత్న రీతిలో పుట్టినరోజు సంబురాలు..

నవ తెలంగాణ- వెల్దండ

మండల పరిధిలోని పోతే పల్లి సర్పంచ్ వావిళ్ల వెంకటమ్మ, మనవడు వావిళ్ల రోహిత్ కుమార్ మూడో పుట్టినరోజు సందర్భంగా సోమవారం గ్రామంలోని దాదాపు వందమందికి తపాలా శాఖలో రూ. 10 లక్షల బీమా పాలసీని కట్టి వినుతన రీతిలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని సర్పంచ్ ఇంటివద్ద గ్రామస్తులతో కలిసి పుట్టిన రోజు కేక్ కట్ చేసి గ్రామస్తులకు పంచిపెట్టారు. అనంతరం పోస్టల్ శాఖలో గ్రామస్తుల పేరిట తీసుకున్న బీమాకార్డులను గ్రామ సర్పంచ్ వెంకటమ్మ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. రోహిత్ కుమార్ మొదటి పుట్టినరోజు సందర్భంగా గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, రెండో పుట్టినరోజు సందర్భంగా కరోనా విపత్కర పరిస్థితిలో పేదలకు నిత్యవసర సరుకులు తదితర సామాగ్రి అందజేశారు. ఇలాంటి మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకొని పేద ప్రజలకు బాసటగా నిలవాలని గ్రామస్తులు కోరారు. కార్యక్రమంలో నాయకులు కుటుంబ సభ్యులు కిరణ్ యాదవ్, అల్లంతోట బాయ్ తండా సర్పంచ్ కుమార్ నాయక్, శంకర్ నాయక్, సత్యానా రాయణ, ఉప సర్పంచ్ అలీ, తనేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

